Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 144, పేజీలు - 08
బుధవారం, ఆగష్టు 16, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





# చరిత్ర సృష్టించాం, ఆదర్శంగా నిలిచాం

## - గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన కేసీఆర్


- తక్కువ కాలంలోనే తెలంగాణను ప్రగతి పథంలోకి తెచ్చినట్టు ప్రకటన
- సంపద పెంచాం.. ప్రజలకు పంచామన్న సీఎం
- అహింసా మార్గంలో రాష్ట్రాన్ని సాధించుకున్నామన్న సీఎం
- త్వరలో కొత్త పీఆర్సీ ప్రకటిస్తామని వెల్లడి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అనితి కాలంలోనే తిరుగులేని విజయాలను సాధించామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ బానిస బంధాలను ఛేదించి, దేశ విముక్తిని సాధించేందుకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు ఈ సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. గత ఏడాది భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల

6లో ▶

# మణిపూర్ సమస్యకు శాంతే పరిష్కారం

## - వరుసగా పదోసారి జాతీయ జెండా ఎగురవేసిన ప్రధాని



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని ఎర్రకోటపై మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశం గురించి పలు అంశాలు ప్రస్తావించి దేశ పౌరులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన ప్రసంగంలోని 10 కీలక పాయింట్లు చూద్దాం. మణిపూర్ సమస్యకు పరిష్కారం శాంతి మార్గం ద్వారా మాత్రమే కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు ప్రధాని మోదీ. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ పరిష్కారం కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎర్రకోట వేదికగా ప్రధాన మంత్రి మోదీ తెలిపారు. ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు, చేసే త్యాగాలు రాబోయే వెయ్యేళ్లపై ప్రభావం చూపిస్తాయని ప్రధాని అన్నారు. భారత్ కొత్త విశ్వాసం, సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జనాభా, ప్రజాస్వామ్యం, వైవిధ్యం సహా అన్ని కలలను సాకారం చేసుకోగల సామర్థ్యం దేశానికి ఉందన్నారు. పరిమితులు, సాకులు లాంటివేవీ లేకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రధాని తెలిపారు. వృద్ధి, పురోగతి వల్ల భారతదేశంపై ప్రపంచ దేశాల అభిప్రాయం మారిందని అన్నారు. ప్రపంచం సాంకేతికత ఆధారితమైనదని, సాంకేతికతలో భారత్ తన ప్రతిభతో ప్రపంచ వేదికపై కొత్త పాత్రను పోషిస్తుందని, మరింత ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. అవినీతి, వారసత్వం, బుజ్జగింపు రాజకీయాలు భారతదేశానికి ప్రధాన అడ్డంకులని అన్నారు ప్రధాని మోదీ. అచంచల విశ్వాసమే భారతదేశ అతిపెద్ద బలమని అన్నారు. భారత్ లో వరుసగా పేలుళ్లు జరిగే రోజులు పోయాయని

3లో ▶

# ఇండియా కూటమితోనే మళ్లీ మంచి రోజులు

## - గాంధీ భవన్ స్వాతంత్ర్య వేడుకల్లో రేవంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ గాంధీ భవన్ లో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగానే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 140కోట్ల భారతీయులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించాలని లక్షలాది కాంగ్రెస్ శ్రేణులు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఈరోజు ప్రధానంగా మనం ముగ్గురిని స్మరించుకోవాలన్నారు. అహింస మార్గంతో పోరాటం చేయవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, అలాగే అంబేద్కర్ దేశంలో ఓటును ఆయుధంగా మార్చి అందరికీ సమాన హక్కులు కల్పించారని చెప్పుకొచ్చారు. కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న దేశానికి సంక్షేమ ఫలాలు అందించిన మహా నేత నెహ్రూ అంటూ వ్యాఖ్యానించారు. ఈ ముగ్గురిని మనం స్మరించుకుని నివాళులు అర్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన

3లో ▶

# సంక్షేమమే ధ్యేయంగా పాలన

## - సీఎం జగన్ పంద్రాగస్టు మెసేజ్



- విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో స్వాతంత్ర్య వేడుకలు
- సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన జగన్
- సమరయోధుల బలిదానాన్ని గుర్తు చేసుకున్న సీఎం
- పేదలకు ఇళ్లు ఇవ్వకుండా అడ్డుకోవడం కూడా అంటరానితనమేనన్న జగన్
- 45 వేల బడుల రూపురేఖలు మార్చామని స్పష్టీకరణ




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ క్రమంలోనే ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సాగిన ఈ వేడుకలకు ముఖ్యమంత్రి జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకం ఆవిష్కరించిన తర్వాత సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ శకటాల ప్రదర్శన కొనసాగుతోంది. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పేదలు చదివే బడులను పాడుబడేలా చేయడం అంటరానితనం కిందకే వస్తుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.
సమాన్య, మధ్య తరగతి ప్రజలు ఇంగ్లీషులో చదువుకోవద్దని గొడవ చేయడం, పేదలు వైద్యం చేయించుకునే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత సేవలు అందకుండా చేయడం కూడా అంటరానితనం కిందకే వస్తుందని అన్నారు. మెనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా తీసుకొని అన్ని హామీలను నెరవేర్చామని చెప్పారు. విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తున్నాని, నాడు - నేడుతో 45 వేల ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, మూడో తరగతి నుంచే సబ్జెక్ట్

3లో ▶

# గ్లోబల్ లీడర్ అయ్యేందుకు 5 వ్యూహాలు

## - ఇండియా విజన్ 2047 విడుదల చేసిన చంద్రబాబు



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) మన దేశం ప్రపంచంలోనే అగ్ర స్థానంలో ఉండాలని కోరుకోవడం తన బాధ్యత అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఈ వైఖరి ప్రతి ఒక్కరిపైనా ఉండాలని అన్నారు. అందులో తెలుగు జాతి ఎప్పుడూ ముందు వరసలో ఉండాలని ఆకాంక్షించారు. అందులో భాగంగానే విజన్ 2047ను తీసుకొచ్చానని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు విశాఖపట్నం

3లో ▶

# అరుదైన ఘనత సాధించిన వైఎస్ షర్మిల

- ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో షర్మిలకు స్థానం
- సుదీర్ఘ పాదయాత్ర చేసిన తొలి మహిళగా గుర్తింపు
- అవార్డు ప్రధానం చేసిన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. రికార్డు బద్దలుకొట్టారు. ప్రజా ప్రస్థానం యాత్ర పేరుతో తెలంగాణలో 3800 కిలో మీటర్లు పాదయాత్ర చేసినందుకుగాను వైయస్ షర్మిల ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నారు. 3800 కిలో మీటర్లు పాదయాత్ర చేసిన తొలి మహిళగా వైఎస్ షర్మిల రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు వైయస్ షర్మిలను కలిసి అభినందించి అవార్డును ప్రధానం చేశారు.

3లో ▶

# సీఎం ఉండే తాడేపల్లిలోనే అధిక క్రైమ్ రేటు

## - త్వరలోనే జనసేన ప్రజాకోర్టు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ముఖ్యమంత్రి నివాసం ఉండే తాడేపల్లి ప్రాంతంలోనే అత్యధికంగా క్రైమ్ రేటు ఉందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శించారు. ఆ ప్రాంతంలోనే గ్యాంగ్ రేప్‌లు, హత్యలు జరిగాయని.. వాటిపై మహిళా కమిషన్ ఏమీ మాట్లాడదని విమర్శించారు. మహిళల భద్రతకు తమ పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. జనసేన తరఫున ప్రజాకోర్టు కార్యక్రమం చేపట్టబోతున్నామని పవన్ చెప్పారు. మంగళగిరిలో జనసేన వీర మహిళలతో నిర్వహించిన సమావేశంలో

3లో ▶

# వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల నుండే పోటీ

## - ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మరికొన్నింటిని ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఐటీ శాఖ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో పర్యటించిన కేటీఆర్ ప్రజలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సారంపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి కేటీఆర్ అభివృద్ధి జరుగుతున్న సమయంలో తప్పు చేయవద్దని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో, అన్ని అంశాల్లో

3లో ▶

# ముగ్గురి సారథ్యంలో తెలంగాణ బీజేపీ బస్సు యాత్ర

- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు బస్సు యాత్రకు బీజేపీ సిద్ధం
- ఉమ్మడి పది జిల్లాలను మూడు క్లస్టర్లుగా విభజించి పాదయాత్ర
- ఒక్కో క్లస్టర్‌కు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ అడుగులో వేస్తోంది. ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లేందుకు పలు కార్యక్రమాలను చేపట్టిన బీజేపీ.. ఇప్పుడు మరో కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో ప్రజా సంగ్రామ యాత్ర తరహాలో బస్సు యాత్రకు బీజేపీ సిద్ధమైంది. సెప్టెంబర్ 17న మొదలు పెట్టి అక్టోబర్ 2న ముగించే విధంగా ఈ బస్సు యాత్రకు ప్రణాళికలు

3లో ▶

# కళతప్పిన గవర్నర్ 'ఎట్ హోం'

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్ భవన్‌లో తేనేటి విందు
- మూడోసారి కూడా దుమ్మా కొట్టిన సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా దుమ్మా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఏటా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రాజ్ భవన్ లో ఎట్ హోం కార్యక్రమాన్ని నిర్వహించడం, దానికి ముఖ్యమంత్రి సహా విపక్షాలకు చెందిన రాజకీయ నేతలు హాజరు అయ్యే సాంప్రదాయం ఎప్పటినుంచో ఉన్న సంగతి తెలిసిందే. అలాగే ఈసారి కూడా ఆగస్టు 15 సందర్భంగా గవర్నర్ తమిళిసై రాజ్ భవన్ లో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించారు.

3లో ▶

# నైజాంను మించిన నియంతలు మోదీ, కేసీఆర్

**: నాగా సీతారాములు**

**దేశాన్ని రక్షించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి**

**నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ**

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) దేశాన్ని సన్మార్గం వైపు నడిపించి భారతీయుల సామరస్యాన్ని కాపాడి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రగతి పురోగతి నిలవాలంటే కాంగ్రెస్ పార్టీ దేశంలో మళ్ళీ అధికారంలోకి రావాలని నియంతృత్వ నియంతలుగా ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ దుష్ట పాలన అంతమొందాలని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం కేంద్రంలో పొంగులేటి అభిమానులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాగా సీతారాములు, ఊకంటి గోపాల్ రావు బైక్ లపై నియోజకవర్గం అంతా పర్యటించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా తెలంగాణ ప్రచార కమిటీ కో -చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావుతో కలిసి జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలో పలు చోట్ల స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించాలని లక్షలాది కాంగ్రెస్ శ్రేణులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఈరోజు ప్రధానంగా ముగ్గురిని మనం స్మరించుకోవాలన్నారు. "అహింస మార్గంతో పోరాటం చేయవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ .. దేశంలో ఓటును ఆయుధంగా మార్చి అందరికీ సమాన హక్కులు కల్పించారు అంబేద్కర్.. కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న దేశాన్ని సంక్షేమ ఫలాలు అందించిన మహా నేత నెహ్రూ అని ఈ ముగ్గురిని మనం స్మరించుకుని నివాళులు అర్పించాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర వనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశంలో ఐటీ రంగంలో గొప్ప స్ఫూర్తినిచ్చిన గొప్ప ప్రధాని రాజీవ్ గాంధీ అని తెలిపారు. అలాగే దేశాన్ని ఆర్థికంగా పురోగతివైపు నడిపించింది పీవీ, మన్మోహన్ అని పేర్కొన్నారు. దేశంలో విభజించు పాలించు విధానాన్ని బీజేపీ అవలంబిస్తోందని విమర్శించారు. విద్వేషాన్ని వీడాలని భారత్ జోడోతో రాహుల్ గాంధీ స్ఫూర్తి నింపారన్నారు. నెహ్రూ నుంచి మన్మోహన్ వరకు చేసిన 60 ఏళ్లలో చేసిన అప్పుకంటే ఎనిమిదేళ్లలో మోదీ రెండింతలు ఎక్కువ అప్పు చేశారని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందన్నారు. బీజేపీ వచ్చిన తర్వాత గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశంలో దూసుకుపోతున్నాయని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలోని, దేశం లోని భారతీయులందరికీ సీతారాములు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, కనకరాజు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ కొత్తగూడెం మండల అధ్యక్షులు అమడగాని జయప్రకాష్, సుజాతనగర్ మండల ఓబిసి అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు రామ లక్ష్మణ్, కోటిరెడ్డి,సమ్మయ్య, చిమట నాగేశ్వరావు, పూనెం శ్రీను, వెంకటేశ్వర్లు, గాలి వెంకన్న, గోరె,పాషా యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్, ప్రసాద్, రాజు, సతీష్, శేఖర్, నవీన్, హరీష్, సాయి, నరేష్,అజయ్ జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా 77 స్వాతంత్ర వేడుకలు



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా 77వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు కొల్చారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గఫర్ మియా ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ మంజుల కాశీనాథ్ ఎంఈఓ కార్యాలయం మహిళా సమైక్య కార్యాలయం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో శ్వేత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై మహమ్మద్ గౌస్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు త్యాగం ఫలితమే భారత దేశ స్వతంత్ర అని వారు తెలిపారు ప్రతి ఒక్కరూ ఆ మహానుభావుల త్యాగం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ , జడ్పిటిసి ముఖ్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, ఎమ్మార్వో గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, వ్యవసాయ అధికారి శ్వేతా , ఎస్సై మహమ్మద్ గౌస్ , ఏపీఓ మహిపాల్ రెడ్డి , అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తార్నాక(ప్రశ్న న్యూస్) తార్నాక లోని నారాయణ సి.ఓ స్కూల్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ జాతీయజండా ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. భారత దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన



సమర యోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటేష్ జాతిపిత మహాత్మాగాంధీ పాటించిన అహింసామార్గం లో నడవాలన్నారు. నెహ్రూ పాలనా దక్షతీ కలిగి ఉండాలని, అల్లూరి సీతారామరాజు వలె ధైర్యసాహసాలను కలిగి ఉండాలన్నారు. అనంతరం 2022 2023 సంవత్సరం పదవ తరగతిలో 10/10 జిపిఎ సాధించిన విద్యార్థులకు మొమెంటాలు బహుకరించారు. మరియు విద్యార్థులలోనాయకత్వ లక్షణాలు పెంపొందటానికి నిర్వహించిన కాబినెట్ ఎన్నికలలోగెలిచిన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం బాలపరమేశ్వరరావు, కో- ఆర్డినేటర్ ఆజాద్, డీన్ శశిధర్ గౌడ్, ఏవో జాకీర్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తార్నాక నారాయణ ఈ-టెక్నో స్కూల్లో ఘనంగా నాయకత్వ ప్రమాణ మహోత్సవం





తార్నాక (ప్రశ్న న్యూస్) విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐ ఆంజనేయులు అన్నారు. తార్నాక లోని నారాయణ ఈ-టెక్నో స్కూల్ లో విద్యార్థుల నాయకత్వ ప్రమాణ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా సిఐ ఆంజనేయులు పాల్గొని కొత్తగా ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్ లకు బ్యాడ్జిలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థి దశ నుండే బాధ్యతాయుతంగా మెలుగుతారని చెప్పారు. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం పాఠశాల తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నానని అన్నారు. పాఠశాల ఏజిఎం బాల పరమేశ్వర్, ప్రిన్సిపాల్ పర్వీన్ లు మాట్లాడుతూ విద్యార్థుల లు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశ్యం తో తమ పాఠశాలలో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు ఆజాద్, లక్ష్మీ భవాని, నూర్, వైస్ ప్రిన్సిపాల్స్ మేరీ, అస్మా, హై స్కూల్ ఏడి సురేష్, ఏవో మహేందర్, పి ఈ టి నరేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుక మాతా అభిషేకం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం అమ్మను నమ్ముకుంటే అన్నీ సుఖాలే కలుగుతాయని రేణుకా మాతా ఆశీస్సులతో ప్రజలందరిని చల్లగా చూడాలని పాల్వంచ మంగమ్మ సత్యనారాయణ గౌడ్ దంపతులు మాతాను వేడుకున్నట్టు తెలిపారు.మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం అనంతరం 37 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగమ్మ సత్యనారాయణ గౌడ్ దంపతులు ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ గౌడ్,సభ్యులు పాల్గొన్నారు.

# ఘనపూర్ హై స్కూల్ కు 5000 రూపాయలు విరాళం అందజేసిన..!!!

**వార్డు మెంబర్ కమ్మరి మల్లేశం**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన కమ్మరి మల్లేశం తండ్రి గంగారం జ్ఞాపకార్థం కోసం 5000 రూపాయలను ఘనపూర్ హై స్కూల్ కి ఇంచార్జ్ హెచ్ఎం సీతారాం కి అందజేసిన వార్డు మెంబర్ కమ్మరి మల్లేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి గారి జ్ఞాపకం కోసం స్వాతంత్ర వేడుకల్లో భాగంగా ఈరోజు మా నాన్నగారి జ్ఞాపకార్థం కోసం తన వంతు చిన్నారులకు అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు ఇకముందు తన వంతు సహాయ సహకారాలు హై స్కూల్ కి ఎప్పటికీ ఉంటాయని వార్డ్ మెంబర్ కమ్మరి మల్లేశం తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బిలి ఇందిరా ప్రియదర్శిని సందీప్, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, కొల్చారం మండలం సమాచార కార్యదర్శి సోమ నర్సింహులు , కొల్చారం మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ తాడి సాయిబాబా ముదిరాజ్ , చిన్న ఘనపూర్ సొసైటీ డైరెక్టర్లు పుల్ల బోయిన మల్లేశం , మధుసూదన్ రెడ్డి , పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ మంద నాగులు, వార్డ్ మెంబర్స్ నాన్నగారి శేఖర్ గౌడ్, బ్రహ్మాచారి , ఇమ్రాన్ బాబా, కర్ణాకర్, షా తల్లి ఎల్లం శేఖర్ సాకలి మల్లేశం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# మహనీయులు చూపిన బాటలో నడవాలి

**: మాజీ మంత్రి కృష్ణ యాదవ్**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) ఆగస్టు 15 అంటే సెలవు దినం కాదని ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగానే ప్రపంచ దేశంలో కెల్లా భారతదేశం పేరు ప్రతిష్టలు సంపాదించి అగ్రగామిగా నిలబడే రోజు దగ్గర్లోనే ఉన్నాయని 76వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అంబర్ పేట్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్వతంత్ర సమయోధుల త్యాగాల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ ఫలితం అని మహనీయుల అడుగుజాడల్లో నడవాలని యువత రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం కావాలని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తూర్పు రామచందర్ ముదిరాజ్, భాస్కర్ యాదవ్, రాము యాదవ్, మేడ్చల్ రాజు, సునీల్ యాదవ్,జంగాల సోను గైక్వాడ్, గణేష్ ముదిరాజ్, దడిగే జగన్, శ్రావణ్,రాహుల్ వీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 సెలవు దినం కాదు

**: గడ్డం సాయికిరణ్**

**నేటి యువత రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఎందరో త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామంటే బ్రిటిష్ వాళ్ళను తరిమి కొట్టడానికి స్వతంత్ర సమరయోధులు ఎందరో వారి ప్రాణాలను పణంగా పెట్టి మనకు స్వతంత్రాన్ని ఇచ్చిన మహనీయులను మరచిపోవద్దని వారు చూపిన జాడలో అందరము నడవాలని ఆగస్టు 15 అంటే సెలవు దినం కాదని వారి ప్రాణాలను ఫలంగా పెట్టి మనకు ఇచ్చిన స్వతంత్రమే నేడు మనము అనుభవిస్తున్న ఈ ఫలాలని తెలంగాణ రాష్ట్ర యూత్ ఫోర్స్ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్ అన్నారు. హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, శ్రీనగర్ కాలనీ, హబ్సిగూడ, రామంతపూర్, పెద్ద చెరువు నుండి వివిధ కాలనీ లో జెండాలను చేతిలో పట్టుకొని మోటార్ సైకిల్ ల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ మన స్వాతంత్రం కోసం, మన స్వేచ్ఛ కోసం, చాలామంది మహానుభావులు వారి ప్రాణాలను సైతం త్యాగం చేశారని, నేడు వారు ఇచ్చిన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛని మంచి కోసం కాకుండా చెడు కోసం ఉపయోగిస్తున్నారని, చిన్నతనం నుండే ప్రతి ఒక్కరు దేశం పట్ల అంకిత భావంతో మెలగాలని ప్రతి ఒక్కరు స్వాతంత్రోద్యమ నాయకుల జీవిత చరిత్రలు చదివి వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని గడ్డం సాయికిరణ్ అన్నారు. అంతేకాకుండా చదువుతోపాటు క్రీడల్లో, కళారంగంలో, ఇతర రంగాల్లో కూడా రాణించి దేశానికి, వారి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాగి వెంకట్ రెడ్డి, పారుపల్లి హనుమంతరావు, పీసరి శంకర్, నాగుల శ్రీనివాస్, సత్యనారాయణ,ఆవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్ గుప్త, మద్దూరి శ్రీనివాస్, గడ్డం వెంకట్ సాయి, రఘు రెడ్డి, సాయి మేరు, ఇమ్రాన్, చరణ్, రంజిత్, నవీన్, సునీల్, నరేష్, సంతోష్ యాదవ్, తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను మరవద్దు

**: బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఎందరో మహానుభావులు త్యాగ ఫలితం వల్ల ఏర్పడ్డ స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని, అలాంటి త్యాగధనుల ప్రాణ త్యాగాలను ప్రతీ ఒక్కరూ ఎప్పటికీ స్ఫూర్తిగా తీసుకోవాలని బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బండారి లక్ష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలందరికి చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. విద్య, వైద్యం, సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు, రైతు భీమా, మిషన్ భగీరథ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, దళిత బంధు, రైతు రుణ మాఫీ వంటి అనేక పథకాలను ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలను ఆర్థికపరంగా అభివృద్ధి చేసి సమాజంలో గౌరవ స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు శ్రీకారం చూడుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు,సభ్యులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బండి రమేష్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శే రి లి ం గ ం ప ల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరిస్తూ వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ సమస్యకు శాంతే పరిష్కారం

స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రధాని మోదీ అన్నారు. నేడు దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని, నక్సల్స్ పీడిత ప్రాంతాల్లో కూడా భారీ మార్పు వచ్చినట్లు చెప్పారు. భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, తన పరుగును ఆపదని ప్రపంచ నిపుణులు, రేటింగ్ ఏజెన్సీలు కొనియాడుతున్నట్లు మోదీ చెప్పుకొచ్చారు. మారుతున్న ప్రపంచాన్ని తీర్చిదిద్దడంలో భారతీయుల సామర్థ్యాలు స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు. దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే సుస్థిరమైన, బలమైన ప్రభుత్వం అవసరమని 2014లో ప్రజలు నిర్ణయించినట్లు పీఎం అన్నారు. భారత్ అస్థిరత శకం నుంచి 2014లో విముక్తి పొందారు.ఒక విదేశీ పర్యటనలో భారత్ లోని అమ్మాయిలు సైన్స్ అండ్ ఇంజినీరింగ్ లో పాల్గొంటారా అని కొందరు తనను అడిగినట్లు గుర్తు చేశారు ప్రధాని. భారత్ లో ఎస్టీఈఎం(సైన్స్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్)లో అబ్బాయిల కంటే ఎక్కువ మంది అమ్మాయిలే ఉన్నారని అప్పుడు వారికి చెప్పినట్లు మోదీ అన్నారు. 2 కోట్ల లక్షాధికారిణిలను తీర్చిదిద్దడమే తన లక్ష్యంగా పేర్కొన్నారు మోదీ.కరోనా మహమ్మారి సమయంలో 200 కోట్ల టీకాలు వేశామని.. అంగన్ వాడీ, ఆరోగ్య కార్యకర్తల వల్లే ఇదంతా సాధ్యమైందని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. అత్యంత వేగంగా దేశంలో 5జి ని ప్రారంభించుకున్నామని, ఇప్పుడు 6జి కి సిద్ధం అవుతున్నామని తెలిపారు. పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను సాధించినట్లు వెల్లడించారు. గడువు కంటే ముందే తన లక్ష్యాలన్నింటినీ పూర్తి చేసుకుందన్నారు. అంతరిక్షం నుంచి లోతైన సముద్ర ప్రయోగాలు, వందే భారత్ రైళ్లు, ఎలక్ట్రిక్ బస్సులు, మెట్రో రైళ్లు, గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం, సెమీకండక్టర్ల తయారీ ఇలా అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నట్లు భారత ప్రధాని తెలిపారు. భారత్ తన లక్ష్యాల దిశగా పయనిస్తోందన్నారు.

# సంక్షేమమే ధ్యేయంగా పాలన

టీచర్ విధానం అమలు చేశామని చెప్పుకొచ్చారు. ఎనిమిదో తరగతి పిల్లలకు ట్యాబ్ లు అందజేస్తున్నామన్నారు. భోజనం, వసతి ఖర్చుల కోసం రూ.20 వేల వరకు వసతి దీవెన.. రోజుకో మెనూతో పౌష్టికాహారం అందజేస్తున్నామని వెల్లడించారు. డిగ్రీ స్థాయిలో వంద శాతం ఫీజు రీయంబర్స్ మెంట్, ట్రిపుల్ ఐటీల్లో పెండింగ్ లో ఉన్న 3295 టీచింగ్ పోస్టుల భర్తీ చేసామన్నారు. వైద్య శాఖలో ఏకంగా 53 వేల 126 పోస్టులు, రాష్ట్రం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 108, 104 సేవల కోసం కొత్తగా 1514 వాహనాలు కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు.పేదలకు ఇళు ఇవ్వకూడదని అడ్డుకోవడం, పేదల సహనాన్ని పరీక్షించుకోవడం కూడా అంటరానితనమే అవుతుందన్నారు. పేదలు గెలిచే వరకూ వారి బతుకులు బాగుపడే వరకు యుద్ధం చేస్తామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. పాలనలో ఏ సర్కారు చేయని మార్పులు చేశామన్నారు. 98.5 శాతం వాగ్దానాలు అమలు చేశామని చెప్పారు. పాల వెల్లువ ద్వారా పాడి రైతులకు అదనంగా ఆదాయం వచ్చేలా చేశామన్నారు. మూతపడిన చిత్తూరు డైరీకి జీవం పోశామన్నారు. భూవివాదాలకు పరిష్కారం కోసం సమగ్ర సర్వే చేపట్టగామని, వికేంద్రీకరణలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారమని వెల్లడించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకే కేంద్రాలతో గ్రామ స్వరాజ్యానికి అర్థం తెచ్చామన్నారు. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదన్నారు. అన్ని సేవలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని మార్పులు తెచ్చామని సీఎం జగన్ చెప్పుకొచ్చారు. సంక్షేమ పథకాలన్నీ అక్కచెల్లమ్మల పేరు మీదే ఇస్తున్నామని అన్నారు. 2 లక్షల 31 వేల కోట్లను నేరుగా ప్రజలకు అందించామని వెల్లడించారు. ఎలాంటి లంచాలు, వివక్ష లేకుండా పేదలకు సంక్షేమ పథకాలు.. స్వాతంత్ర సమరయోధుల బలిదానాన్ని గుర్తు చేస్తూ.. మన జాతీయ జెండా ఎగురుతోందన్నారు. 76 ఏళ్ల ప్రయాణంలో దేశం ఎంతో పురోగమించిందని చెప్పారు. వ్యవసాయం, పరిశ్రమ, సేవారంగంలో ఎంతో ప్రగతి సాధించిందన్నారు.

# ఇండియా కూటమితోనే మళ్లీ మంచి రోజులు

వీర వనిత ఇందిరా గాంధీ అని చెప్పుకొచ్చారు. దేశంలో ఐటీ రంగంలో గొప్ప స్ఫూర్తినిచ్చిన గొప్ప ప్రధాని రాజీవ్ గాంధీ అంటూ ప్రశంసించారు. పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థికంగా పురోగతి వైపు నడిపించారన్నారు. దేశంలో విభజించు పాలించు విధానాన్ని ఈరోజు బ్రిటిష్ జనతా పార్టీ అవలంభిస్తోందన్నారు. విద్వేషాన్ని వీడాలని భారత్ జోడోతో రాహుల్ గాంధీ స్ఫూర్తి నింపారని రేవంత్ రెడ్డి చెప్పారు. నెహ్ర- గాంధీ భవన్ స్వాతంత్ర్య వేడుకల్లో రేవంత్‌నూ నుంచి మన్మోహన్ వరకు చేసిన 60 ఏళ్లలో చేసిన అప్పుకంటే ఎనిమిదేళ్లలో మోదీ రెండింతలు ఎక్కువ చేశారని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందని బీజేపీ వస్తే జీడీపీ పెరుగుతుందన్నారని గుర్తు చేసారు. కానీ వాస్తవానికి పెరిగింది గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు మాత్రమేనని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. మణిపూర్ మండుతుంటే మోదీ, అమిత్ షా కర్ణాటకలో ఓట్ల వేటకు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ లో సైన్యాన్ని పంపి నిలువరించాల్సింది పోయి కాంగ్రెస్ ఓడించేందుకు ఈడీ, సీబీఐ ని పంపించారని ఫైర్ అయ్యారు. నియంతలకంటే నికృష్టాంగ మోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇండియా కూటమి ద్వారానే మళ్లీ దేశానికి మంచిరోజులు వస్తాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ హామీలు ఇస్తుంటే సీఎం కేసీఆర్ అదే పని చేస్తున్నాడని తెలిపారు. ఓటమి భయంతోనే కేసీఆర్ రుణమాఫీ, నోటిఫికేషన్లు, డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తానంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మేలు జరుగుతుందంటే అది కాంగ్రెస్ వల్లేనని చెప్పారు. కేసీఆర్ ఏది చేసినా ప్రజలు నమ్మరని, బీఆరెస్ ప్రభుత్వం హడావుడిగా అమ్మిన భూములపై తాము అధికారంలోకి వచ్చాక సమీక్షిస్తామన్నారు. కేసీఆర్ కుటుంబం లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని 10వేల ఎకరాలు దోచుకుందని అన్నారు. కాంగ్రెస్ వస్తుంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చి ఆడబిడ్డలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి ప్రతీ పేదవాడికి రూ.5లక్షలు అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని.. "తిరగబడదాం, తరిమికొడదాం" నినాదంతో ప్రజల్లోకి వెళదామని ప్రజలకు సూచించారు. ప్రతీ గడపకు వెళ్లి.. ప్రతీ తలుపు తడదామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొద్దామని వెల్లడించారు.

# అరుదైన ఘనత సాధించిన వైఎస్ షర్మిల

అయితే ఈ సుదీర్ఘ పాదయాత్రలో భాగంగా ఎన్ని అవాంతరాలొచ్చినా తన పాదయాత్రను కొనసాగించారు వైఎస్ షర్మిల. మధ్య మధ్యలో పోలీసులు ఆమె పాదయాత్రను అనుమతించకపోయినా న్యాయస్థానానికి వెళ్లి మరీ పర్మిషన్ తెచ్చుకుని యాత్రను కొనసాగించారు.స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఈ అవార్డు రావడం పట్ల షర్మిల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన తండ్రి కాలంలో తెలంగాణ ప్రాంతామంతా కూడా బంగారు తెలంగాణలా ఉండేదని ఆమె అన్నారు. ఒకనాడు ఇండియాను తెల్లదొరలు పాలిస్తే..ఈనాడు తెలంగాణని ఓ నల్లదొర పాలిస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు.

ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రాన్ని ఆ నల్లదొర చెర నుంచి విడిపించుకోవాలని ఆమె కోరారు. కేసీఆర్ పాలన పోయిన రోజునే తెలంగాణకు నిజమైన స్వతంత్రం అంటూ ఆమె పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో ఆమె జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె కేసీఆర్ మీద విరుచుకుపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే గ్రూప్ 1 ఉద్యోగాలు అన్నాడు. ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు.. ఏ తెలంగాణ వారు ఎవరూ కూడా గ్రూప్ 1 ఉద్యోగాలకి అర్హులు కారా అంటూ ఆమె నిలదీశారు. కేసీఆర్ దీనికి సమాధానం చెప్పాలని ఆమె అన్నారు. బీసీ బంధు అంటూ దళిత బంధు అంటూ కోతలు కోశాడు అవన్నీ ఎక్కడ పెట్టాడు.ఒక్క మాటైనా నిలబెట్టుకోవడం చేతనైందా అంటూ కేసీఆర్ మీద విరుచుకుపడ్డారు.2021 అక్టోబర్ లో వైఎస్ షర్మిల తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేపట్టిన చేవెళ్ల నియోజకవర్గం నుంచే షర్మిల పాదయాత్ర ప్రారంభించారు. ఆమె సుమారు ఏడాదిన్నర పాటు పాదయాత్ర చేశారు. ఆమె పాదయాత్ర చేస్తున్న సమయంలో ఎన్నోసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాదయాత్ర సమయంలో కూడా ఆమె తెలంగాణ ప్రభుత్వం మీద విరుచుకుపడ్డారు. ఒకానొక సమయంలో ఆమెను పోలీసులు అరెస్ట్ కూడా చేశారు. దాంతో కొన్ని రోజులు ఆమె పాదయాత్రకు బ్రేక్ పడింది. ఆ సమయంలో ఆమె కోర్టుకు వెళ్లి పాదయాత్ర చేయడానికి అనుమతి తెచ్చుకున్నారు. తెలంగాణలో సుదీర్ఘంగా 3800 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి షర్మిల ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చేరారు.

# సీఎం ఉండే తాడేపల్లిలోనే అధిక క్రైమ్ రేటు

ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అదృశ్యం కావడం చాలా పెద్ద విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. మంగళగిరిలో జనసేన వీర మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాణంలో 15 మంది మహిళలు కూడా పాలుపంచుకున్నారని చెప్పారు.

"ప్రత్యేక రాష్ట్రం కోసం బలిదానం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించదు. కేవలం సీఎం ఫొటోలు కనిపిస్తే సరిపోతుందా? మనకోసం బలిదానం చేసిన వారిని గౌరవించుకోవాలి. సగటు మహిళకు సాంత్వన చేకూర్చలేని అధికారం ఎందుకు? రాజ్యాంగ ఆదేశిక సూత్రాలను కూడా సీఎం పాటించడం లేదు. మహిళలకు రాజ్యాధికారంలో మూడో వంతు భాగం ఉంది. మహిళల అదృశ్యంపై సమీక్షకు సీఎంకి తీరిక లేదు. జగన్ పాలన చూసి భయపడి పారిపోవద్దు.. పోరాడదాం. ప్రజాధనాన్ని అత్యంత పారదర్శకంగా ఖర్చు చేస్తాం. కొత్త పథకాలకు జాతి నాయకుల పేర్లు పెడతాం. అక్రమాలపై సమాచారం ఇచ్చే వారికి ప్రభుత్వ ప్రోత్సాహకం ఉంటుంది. వైఎస్ఆర్ సీపీ నాయకుల అన్యాయాలపై జనసేన ప్రజాకోర్టు నిర్వహిస్తాం" అని పవన్ కల్యాణ్ అన్నారు.

# గ్లోబల్ లీడర్ అయ్యేందుకు 5 వ్యూహాలు

పాదయాత్రలో భాగంగా 'ఇండియా ఇండియన్స్ తెలుగూస్ విజన్ 2047' పేరుతో ప్రణాళికను ఆవిష్కరించారు. "రాష్ట్రం విడిపోయాక తాను నవ్యాంధ్రప్రదేశ్ కోసం విజన్ 2029తో ముందుకు వచ్చానని అన్నారు. "అప్పుడు రాష్ట్రంలో ఉన్న వనరులతో ఏపీని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని భావించాను. పరిశ్రమల కోసం నా అనుభవంతో పని చేశాను. అన్ని వర్గాల సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాం. రాష్ట్రానికి మధ్యలో ఉండాలనే ఉద్దేశంతో అమరావతి నగరాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇప్పుడు దుర్మార్గుడు వచ్చి మొత్తం పాడు చేశాడు. భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థ అవుతుందని అంచనా ఉంది. 2047 నాటికి అది రెండో స్థానానికి చేరుతుంది. కానీ, చైనాను దాటేసి మొదటి ఆర్థిక వ్యవస్థ సాధించగలం. 21వ సెంచరీ మొత్తం భారత దేశానిదే అవుతుంది. 2047 నాటికి పేదరికం నుంచి స్వేచ్ఛ లభిస్తుంది. పేదరికం లేని సమాజాన్ని మనం నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు అన్నారు. ఇండియా గ్లోబల్ లీడర్ అవ్వడానికి ఐదు వ్యూహాలను చంద్రబాబు వివరించారు.

### ఇండియా గ్లోబల్ లీడర్ అవ్వడానికి 5 వ్యూహాలు

1. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, కాలుష్యాన్ని నియంత్రించడం (డెకార్బనేషన్), డిజిటలైజేషన్
2. దేశ వ్యాప్తంగా సమగ్ర నీటి సద్వినియోగం
3. టెక్నాలజీ, ఇన్నోవేషన్ ఆఫ్ ఫ్యూచర్
4. డెమోగ్రాఫిక్ మానేజ్మెంట్ (దేశంలో పాపులేషన్ కంట్రోల్ చేయకపోతే 2047 నాటికి అపార యువశక్తి మన సొంతం అవుతుంది)
5. పి4 మోడల్ ఆఫ్ వెల్ఫేర్ (పేదవాడిని కూడా పైకి తేగలగడం) (దేశంలోని ప్రతి వ్యక్తి తన సేవలను ఏదో ఒక రూపంలో ప్రపంచానికి అందించగలగాలి)

దేశం కోసం విశాఖలో విజన్ డాక్యుమెంట్ విడుదల చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఒక విజన్ ద్వారా పని చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి. దేశంలో ఫ్రీ ఫ్రం కరెప్షన్, ఫ్రీ ఫ్రం క్రైం అనేది సాక్షాత్కారం కావాలి. దేశంలో అనేక సంస్కరణలు తెచ్చిన వారు నాటి ప్రధాని పివి నరసింహారావు. ఆర్థిక సంస్కరణ వల్ల సంపద సృష్టి జరుగుతోంది. అయితే, ఆ సంపద కొందరికే పరిమితం అవుతోంది. అందుకే పేదరికం లేని సమాజం కోసం ఒక విజన్ అవసరం. దానికోసమే విజన్ 2047 కు రూపకల్పన చేశాను. భారత దేశ యువత చాలా శక్తి వంతులు. వచ్చే 100 ఏళ్లు యువ శక్తిదే. ప్రపంచంలో భారతీయులు శక్తివంతమైన జాతిగా ఉన్నారు. వారిలో తెలుగు వారు ముందున్నారు. ప్రతి వ్యక్తికి...ప్రతి పౌరుడికి విజన్ ఉంటుంది. తన పిల్లలను ఎలా చదివించాలి. ఎలా తీర్చిదిద్దాలి అని ఆలోచిస్తారు. దాని కోసం ప్రణాళికలు రూపొందిస్తారు. అలాగే దేశానికి కూడా విజన్ ఉండాల్సిన అవసరం ఉంది. దీనిలో భాగంగానే ఇండియా, ఇండియన్స్, తెలుగూస్ అని విజన్ ను రూపొందించాను. 2047 నాటికి ఇండియా ప్రపంచ నెంబర్ 1 ఆర్థిక శక్తిగా మారాల్సిన అవసరం ఉంది. డ్రాఫ్ట్ విజన్ ను ప్రజల ముందుకు తెస్తున్నాను. దీనిపై మేధావులు, నిపుణులు స్పందించాలి. తమ సూచనలు సలహాలు ఇవ్వాలి. నీరు అత్యంత విలువైనది. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు. సాగు, తాగునీటి కొరత లేకుండా చేయవచ్చు. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో నదుల అనుసంధానంపై ఖర్చు పెట్టాం. భారత దేశానికి ఉన్న యువ శక్తి, టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. దీని కోసం ప్రత్యేకమైన ప్రణాళికలతో పనిచేయాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

# కళతప్పిన గవర్నర్ 'ఎట్ హెూం'

ఈ తేనీటి విందుకు సీఎం కేసీఆర్ దూరంగా ఉన్నారు. అధికార పార్టీకి చెందిన రాజకీయ నేతలు కూడా హాజరు కాలేదు. దీంతో వరుసగా మూడోసారి రాజ్ భవన్ ఎట్ హెూమ్ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ దూరంగా ఉన్నట్లు అయింది. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎవరూ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఎట్‌హెూంలో కనపడలేదు. తెలంగాణ బీజేపీ అగ్ర నేతలు కూడా దూరంగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధేతో పాటు, ఉన్నతాధికారులు, కొంత మంది ప్రముఖులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తేనీటి విందు కార్యక్రమానికి సీఎస్, డీజీపీతో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. కేబినెట్ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమానికి హాజరవ్వలేదు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకుల హడావిడి కనిపించలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు, తెలంగాణ బీజేపీ కీలక నేతలు కూడా హాజరుకాలేదు.ఇదిలా ఉంటే రాజ్‌భవన్ నుంచి ఎప్పటిలాగే ప్రగతి భవన్‌కు ఆహ్వానం వెళ్లిందని.. అయినా సీఎం కేసీఆర్ రాలేదని రాజ్ భవన్ వర్గాలు చెప్తున్నాయి. తేనీటి విందుకు సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించామని గవర్నర్ తమిళిసై చెప్పుకొచ్చారు. అయితే సీఎం రావడం, రాకపోవడం అనేది ఆయన ఇష్టమని అది రాజ్ భవన్ పరిధిలోని అంశం కాదంటూ తెలిపారు. ఇప్పటికే తెలంగాణ సర్కారు వైఖరి తనను తీవ్రంగా బాధించిందని గవర్నర్ తమిళిసై ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్లపై ముఖ్యమంత్రుల తీరు ఇలా ఉండటం ఎన్నటికీ మంచిది కాదని చెప్పుకొచ్చారు. ఎప్పటి నుంచో గవర్నర్‌కు ప్రభుత్వానికి మధ్య ఎడం పెరుగుతూ వస్తూనే ఉన్న విషయం తెలిసిందే. గవర్నర్ వ్యవస్థపై సీఎం కేసీఆర్ విమర్శలు చేయటం దానిపై గవర్నర్ తీవ్రంగా స్పందించటం చూస్తూనే ఉన్నాం. మరోవైపు ఎన్నికలు కూడా దగ్గర పడుతున్న నేపథ్యంలో గవర్నర ఈ మధ్య చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వం తీవ్రంగా తీసుకున్నట్టు తెలుస్తోంది.

# ముగ్గురి సారథ్యంలో తెలంగాణ బీజేపీ బస్సు యాత్ర

సిద్ధం చేస్తోంది. ఉమ్మడి పది జిల్లాలను 3 క్లస్టర్లుగా విభజించి యాత్ర చేపట్టాలని భావిస్తోంది. ఆదిలాబాద్ నుంచి ఒక బస్సు యాత్ర, గద్వాల నుంచి ఒక బస్సు యాత్ర, భద్రాచలం నుంచి ఒక బస్సు యాత్ర ప్రారంభించేలా ప్లాన్ చేస్తోంది. ఈ మూడు యాత్రలకు రాష్ట్ర పార్టీ కీలక నేతలు సారథ్యం వహించనున్నారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఒక్కో యాత్రకు నేతృత్వం వహించనున్నారు. ఈ ముగ్గురు నేతల్లో ఎవరూ ఏ క్లస్టర్‌కు నాయకత్వం వహించేది స్పష్టత రావాల్సి ఉంది. పదిహేను రోజుల పాటు జరిగే ఈ యాత్రలో ప్రతి ఒక్క బస్సు యాత్ర ప్రతి రోజూ రెండు అసెంబ్లీ కేంద్రాల్లోకి వెళ్లేలా రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. యాత్రకు సంబంధించి పార్టీ రాష్ట్ర ఇంచార్జ్, ఎన్నికల కమిటీ సహ ఇంచార్జ్ సునీల్ బన్సల్ రాష్ట్ర నాయకత్వానికి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహణ బాధ్యత వహించిన వీరేందర్ గౌడ్, దీపక్ రెడ్డి, పాపారావు, విక్రమ్ గౌడ్‌లకు బస్సు యాత్ర నిర్వహణ బాధ్యతలను కట్టబెట్టింది. మూడు క్లస్టర్లలో ప్రారంభమయ్యే యాత్రను దీపక్ రెడ్డికి సమన్వయ బాధ్యతలు అప్పగించింది.మరోవైపు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించే సభలకు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు రానున్నారు. కేసీఆర్ సర్కారు వైఫల్యాలపై ధ్వజమెత్తుతూనే.. ప్రధాని మోడీ సర్కారు చేపట్టిన సంక్షేమ పథకాలు, తెలంగాణకు కేంద్ర సహాయంపై ప్రజలకు వివరించనున్నారు. యాత్రలపేరుతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపడంతో పాటు ఎన్నికల శంఖారావాన్ని పూరించనుంది.

# వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల నుండే పోటీ

అభివృద్ధి పథంలో సాగుతోందని, ఈ సమయంలో రాష్ట్రాన్ని తీసుకెళ్లి వేరేటోళ్ల చేతిలో పెట్టి ఆగం కావొద్దంటూ వ్యాఖ్యానించారు కేటీఆర్. తెలంగాణ ప్రభుత్వ పథకాలను కేంద్ర సర్కారు కాపీ కొడుతోందని మంత్రి అన్నారు.తెలంగాణ ఆచరిస్తే దేశం అనుసరిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు బంధు ప్రవేశపెడితే కేంద్రం ప్రధానమంత్రి కిసాన్ పేరిట అలాంటి పథకాన్నే కేంద్రంలోని బీజేపీ సర్కారు అమలు చేస్తోందని తెలిపారు. ఇక్కడ మిషన్ భగీరథ తీసుకువస్తే కేంద్రం హర్ ఘర్ జల్ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అనంతరం వచ్చే ఎన్నికల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మంత్రి కేటీఆర్.

ఇప్పటి వరకు మీ దయతోనే నాలుగు సార్లు గెలిచానని మరోసారి గెలిపిస్తే మరిన్ని మంచి పనులు చేస్తా అని హామీ ఇచ్చారు. కడుపులో పెట్టుకొని చూసుకోండి అని కోరారు. తనను గెలిపిస్తే ఓ అన్నగా, తమ్ముగా మంచి పనులు చేస్తానన్నారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ద్వారా 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు, గృహిణులు ఇలా అన్ని వర్గాల ప్రజలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట, హన్మాజీపేట్, దమ్మన్నపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినులు వారి ఆవిష్కరణలను ప్రదర్శించారు. మంత్రి కేటీఆర్ ఆ ఆవిష్కరణలను పరిశీలించి, వాటి పనితీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులను అభినందించారు.

# అంగన్వాడి పిల్లలతో జెండా ఆవిష్కరణ.



సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్) బల్కంపేట్ బి జె ఆర్ నగర్ గాంధీ విగ్రహం దగ్గర అంగన్వాడి పిల్లలతో కలిసి జండా ఎగరవేసిన బల్కంపేట్ సంక్షేమ సంఘం సలహాదారు ఎం నరసింహ, సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎం. హనుమంతరావు, కే.రవి,ఎం.నవీన్ కుమార్,ఆర్.గోవింద్ రాజ్, అశోక్ యాదవ్, జైహింద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన తలసాని సాయి కిరణ్ యాదవ్



సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్) బాపు నగర్ గాంధీ విగ్రహం వద్ద 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బాపు నగర్ బంజారా సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరిసింగ్ జాదవ్‌తో పాటు బాపు నగర్‌లోని సీనియర్ సిటిజన్‌లందరితో కలిసి ఘనంగా నిర్వహించారు.బాపు నగర్ బంజారా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సంస్థలు రెనోవా ఆసుపత్రి సనత్ నగర్ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ వైద్య శిబిరాన్ని సందర్శించారు.

# హర్ ఘర్ తిరంగా



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) హర్ ఘర్ తిరంగా నినాధాంతో ఉత్తేజితులైన ప్రజలు తమ తమ నివాసాలపై తివర్ణ పతాకాలను ఎగరవేసి జాతీయ భావాన్ని పట్ల తమ భక్తి విశ్వాసాలను వ్యక్త పరిచారు. 77 వ స్వాతంత్ర్యధినోత్సవ నేపద్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోఢీ పిలుపు మేరకు గ్రామ, నగర కూడళ్ళ తో పాటు తమ నివాసాలపై జాతీయ జండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకున్నారు.

# మారుతినగర్లో ఘనంగా 77వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు

### కాలనీ అధ్యక్షుడు దిరావత్ శ్రీనివాస్



కాప్రా(ప్రశ్న న్యూస్)చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా జాతీయ జెండాను మారుతీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరావత్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడింగుల నవీన్ బాబు(సెక్రెటరీ), గుగులోతు నర్సింహా(కోశాధికారి),హన్మంతు నాయక్ (లంబాడీల ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు) ,కార్యవర్గ సభ్యులు అభవతి రమేష్ వంశరాజ్ ,కిషన్ నాయక్, మోహన్ రావు,శ్రీనివాస్ పటేల్, జామల నాయక్, పోచయ్య, చందునాయక్, సంగమేశ్వర్ ,చందన్ చౌహన్, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కమలానగర్లో ఘనంగా 77వస్వాతంత్రదినోత్సవ వేడుకలు



కాప్రా(ప్రశ్న న్యూస్)కాప్రా మున్సిపాల్టీ పరిధిలోని కమలానగర్లో కాప్రా టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంటి(అధ్యక్షులు) ,వెంకట్కృష్ణ(ఉపాధ్యక్షులు), వినోద్(కోశాధికారి), బుదుడు(జాయింట్ సెక్రెటరీ) ,బాషా, మహేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ పురోగతికి బాటలు వేసిన మహనీయులు



మంథని( ప్రశ్న న్యూస్) భారతదేశానికి స్వాతంత్రం లభించడానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలమే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవించడానికి దోహద పడిందని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం లభించిన తర్వాత ప్రణాళిక బద్ధంగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళిన ఘనత జవహర్లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లకు దక్కిందని ఆయన గుర్తు చేశారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రజలందరూ సమానత్వంతో జీవించాలని చక్కటి రాజ్యాంగాన్ని అందించారన్నారు. మహాత్మా గాంధీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి మహనీయుల అడుగుజాడల్లో మనమందరం నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంథని మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే సెగ్గం, రాజేష్ ముష్కుల సురేందర్ రెడ్డి, నర్సింగరావు, పెంద్రు రమాదేవి, సురేష్ రెడ్డి, పేరవేణి లింగయ్య యాదవ్, ఇనుముల సతీష్ కుమార్, జంజర్ల శేఖర్, అజీమ్ ఖాన్, చొప్పకట్ల హనుమంతురావు, జగదీష్, మంథని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ



మంథని( ప్రశ్న న్యూస్ ) 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్ సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపల్లి కుమార్, వార్డు కౌన్సిలర్ లు గుండా విజయ లక్ష్మి - పాపారావు, కుర్ర లింగయ్య,నక్క నాగేంద్ర - శంకర్, కాయితి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే పద్మ - రమేష్, చొప్పకట్ల హనుమంతు, వికె రవి, వేముల లక్ష్మి - సమ్మయ్య, పెంద్రి రమ, కో ఆప్షన్ సభ్యులు షేక్ యాకుబ్, అంకరి పద్మజా -కుమార్, గట్టు రాధ కృష్ణ, ఎంపీపీ కొండ శంకర్, జెడ్పిటిసి తగరం సుమలత - శంకర్ లాల్, అలాగే పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం



**మంథని( ప్రశ్న న్యూస్ )** ఎందరో మహానుభావుల త్యాగ ఫలాల వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని మంథని ఆర్డీఓ హనుమా నాయక్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో కార్మికులు కర్షకులు పాలుపంచుకున్నారని అన్నారు. దేశ నాయకులు దేశభక్తులు చేసిన పోరాటాల పలితంగా నేడు మనం స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు. దేశ రక్షణలో భారత సైనికులు చేస్తున్న సేవ అనితర సాధ్యమన్నారు. దేశ అభివృద్ధిలో మనమంతా పాలు పంచుకుని దేశ పురోగతికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాకం ఎగరవేసిన బిజెపి నాయకులు సునీల్ రెడ్డి



**మంథని (ప్రశ్న న్యూస్ )** భారతీయ జనతా పార్టీ మంథని మండల శాఖ అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సమీపంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నాంపెల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతి, బి,ఎస్,ఏ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరు సతీష్, పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి ఆరె ఓదెలు, మండల ఎస్సి మోర్చా అధ్యక్షుడు బూడిద రాజు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు చేరుకుతోట సురేష్, మండల ఉపాధ్యక్షుడు రేపక శంకర్, కోశాధికారి ఎల్కా సదానందం, కార్యదర్శి నరాల ఆనంద్, మోర్చా ప్రధాన కార్యదర్శి కాసిపేట సంతోష్, బూత్ అధ్యక్షులు కాసిపేట తిరుపతి, కాపుడం చంద్రశేఖర్ , బుడిదా విష్ణు ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ నవీన్, సీనియర్ నాయకులు ఎడ్ల సదశివ్, రాపర్తి సంతోష్, బోయిని నారాయణ, నారమల్ల కృష్ణ , కొరబోయిన మల్లికార్జున్, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు బుర్ర రాజు, ఆర్ల సదానందం, విష్ణు, శంకర్, సత్యం,పాషా తదితరు లు పాల్గొన్నారు.

# స్వతంత్ర్య దినోత్సవం రోజున హాస్టల్ విద్యార్థులు ఆకలి కేకలు.



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంగళవారం రోజు మంథనిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో దుర్వాసనతో కూడిన నాణ్యతలేని ఇడ్లీ పెట్టడం వలన విద్యార్థులు తినకుండా ఆకలితో అలమటిస్తూ.. బయట దుకాణంలోకి వెళ్లి తిను బండారాలు కొనుక్కు వచ్చి ఆకలి తీర్చుకున్నారు. కొంతమంది ఇడ్లీ తిన్న విద్యార్థులు కడుపునొప్పితో బాధపడ్డారు. దీనికిగాను విద్యార్థులంతా ఇడ్లీ ప్లేట్లతో బయటకి వచ్చి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ల సందీప్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. స్వాతంత్ర్యం పి.దినోత్సవం రోజున విద్యార్థులు సంబరాలు జరుపుకోవాల్సింది పోయి ఆకలితో అలమటించడం బాధాకరమని అన్నారు.అన్నం కోసం ధర్నా చేయాల్సిన పరిస్థితులు రావడం దుర్మార్గమని అన్నారు. పశువులు కూడా తినని దుర్వాసనతో కూడిన ఇడ్లీలను విద్యార్థులకు ఎలా పెడతారని హాస్టల్ అధికారులను ప్రశ్నించారు.హాస్టల్లో మెను ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం లేదని వంటలు రుచికరంగా వండడం లేదని విద్యార్థులు అనేక సమస్యలతో బాధపడు తున్న అధికారులు పట్టించుకోకపోవడం లేదని విమర్శించారు. దీనికిగాను ఎమ్మెల్యే శ్రీధర్ బాబు జిల్లా సంక్షేమ అధికారితో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు కోరినారు ఆదేశాల మేరకు ధర్న విరవింపజేశారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి విద్యార్థుల ముందు బహిరంగ విచారణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.విద్యార్థులకు నాసిరకం ఇడ్లీ పెట్టిన సంబంధిత వార్డెన్లపై చర్యలు తీసుకొని ఇతర అన్ని రకాల సమస్యలు పరిష్కరించి మరల సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

## మంథని సమీకృత బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహ సముదాయంలోని విద్యార్థులకు ఉదయం పెట్టాల్సిన ఇడ్లీ మధ్యాహ్నం పెట్టారని, ఇడ్లీలు వాసన రావడంతో విద్యార్థుల ఆందోళనకు దిగారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు హాస్టల్ ను సందర్శించి ఆహార పదార్థాలను పరిశీలించారు.తర్వాత హాస్టల్ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.చదువుకునే విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు.ఈ ఘటనపై జిల్లా మంత్రి బాధ్యత వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరోకటి అని కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. సంక్షేమ హాస్టల్ లో మంచి పౌష్టిక ఆహారం అందిస్తున్నామని గొప్పలు చెప్పడం కాదు వచ్చి ఇక్కడి పరిస్థితిని చూస్తే అర్థం అవుతుందన్నారు. ఎలాంటి భోజనం విద్యార్థులకు ఈ ప్రభుత్వం అందిస్తుందనే విషయం అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక-సంక్షేమ హాస్టల్ స్టూడెంట్స్ కు నాణ్యమైన ఆహారం అందించాలని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

# పేద విద్యార్థులకు చేయూతగా గున్నం సేవా ట్రస్ట్

**- గున్నం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన ల్యాబ్ లుప్రారంభం**

**గున్నం సేవా ట్రస్ట్ కార్యక్రమాలు వినలేనివి**

**- చిలమాను చెను పాఠశాలకు 10 లక్షల రూపాయలు విరాళం తో సైన్స్ క్లబ్**






ఓజిలి (ప్రశ్న న్యూస్) మండలంలోనిభట్లకనుపురు గ్రామంలోని గున్నం సేవా ట్రస్ట్ సేవలు అమోఘమని చిలమానుచేను హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజ అన్నారు. ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంగళవారం మధుసూదన్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలమానుచేను ఉన్నత పాఠశాల అభివృద్ధికి గున్నం సేవా ట్రస్ట్ విశేష కృషి చేస్తుందన్నారు. గుణ్ణం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 లక్షలతో సైన్స్ ల్యాబ్ ను నిర్మించడం సంతోషకరమన్నారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, క్రీడా సామాగ్రి అందించడం వారి సేవాగునంకు అద్దం పడుతుందన్నారు. విద్యార్థులకు275, వారి తల్లిదండ్రులకు మందికి అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. వివిధ క్రీడ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గుణ్ణం రెడ్డి సేవా ట్రస్ట్ అధినేత గుణ్ణం రెడ్డి మధుసూదన్ రెడ్డి ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయుటకు నేను సిద్ధంగా ఉన్నానని దీనిని సద్వినియోగం పరుచుకొని మండలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సద్వినియోగంకోరారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఓజిలి మండలంలోని చిలమాను చేను లోని హైస్కూల్లో గుణ్ణం సేవా ట్రస్ట్ చైర్మన్ గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి , గున్నం రెడ్డి రాధారెడ్డి, గున్నం రెడ్డి.సాయి తేజ రెడ్డి , రవీంద్ర రెడ్డి,చేతుల మీదుగా హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ ను, సోషల్ ల్యాబ్ ను వారి చేతుల మీదుగా ప్రారంభోత్సనం చేశారు .సంపాదనలో కొంత ఖర్చు చేసి పేదలకు సహాయపడాలన్నదే గున్నం సేవా ట్రస్ట్ లక్ష్యంగా ముందుకు సాగుతూ పేదల పాలిట సంజీవనిగా మారుతుంది. లక్షలాది రూపాయిలు ఖర్చు చేసి ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని ఎంచుకుని గ్రామాల్లో పేదలకు గ్రామంలో మౌలిక వసతులైన వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, మంచి నీరు, వాటర్ ప్లాంట్లు స్కూల్ పిల్లలకు బస్సు సౌకర్యం, త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్లు, దేవాలయాలు, దేవాలయాలకు విరాళాలు, ఆలయ విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సాయం, చిలమానుచేను, ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్క దాదాపు 30 లక్షలు, అరిమేనిపాడు ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్క దాదాపు 12 లక్షలు పేద విద్యార్థులు ఎల్లలుదాటుతున్నాయి. ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గున్నం సేవా ట్రస్ట్ చైర్మన్ గున్నం రెడ్డి రాధారెడ్డి, గున్నంరెడ్డి మధుసూధన్ రెడ్డి దంపతులు సేవా కార్యక్రమాలను ట్రస్ట్ ద్వారా విస్తరిస్తూ ప్రజలకు పేద విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఉన్న ఊరు కన్నతల్లిగా భావించి ఇతర రాష్ట్రాలలో వ్యాపారరిత్య స్థిరపడినప్పటికీ ఉన్న ఊరిపై మమకారంతో పేదలకు గున్నం సేవ ట్రస్టు ద్వారా ఏదో సేవ చేయాలని గున్నం సేవ ట్రస్ట్ ఏర్పాటు చేసి ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తమ సమస్యలను తెలుపుకుంటే ఆ గ్రామంలో ప్రజలకి ఏ అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి దేవాలయాలు కట్టించి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, దానధర్మాలు చేస్తున్నారు. గున్నం సేవా ట్రస్ట్ ద్వారా సేవలను మంత్రులు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, గున్నం సేవ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడుతూ మున్ముందు ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొని పేదలకు భరోసా ఇస్తూ ఆర్థిక సాయం కల్పిస్తూ, ఆపదలో మేమున్నామని తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మండలంలో పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారిని ఆశ్రయిస్తే వెంటనే వారు స్పందిస్తూ వారికి ఆర్థిక సహాయం అందజేస్తూ పేద ప్రజల మన్నలు పొందుతున్నారు.చదువుకొనుటకు లక్షలాది రూపాయిలు ఆర్థిక సాయం అందించి గున్నం సేవా ట్రస్ట్ సేవలు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిరాం, దామోదర్ రాజు,పురుషోత్తం రాజు, హెచ్ఎం, మురుగేష్, ఉపాధ్యాయులు, నాయకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ను ఆవిష్కరించిన సిఐ క్రాంతి కుమార్



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాలీనగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర దినోత్స వేడుకలలో జగద్గిరిగుట్ట సి ఐ క్రాంతి



కుమార్ ముఖ్య అతిదిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఎల్లమ్మబండ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్ విగ్రహం వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో క్రాంతి కుమార్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం భగత్ సింగ్ విగ్రహం వద్ద, పిజెఆర్ నగర్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైల శంకర్, ఏఎస్సై మన్నెం, ఎస్సి ఎస్టి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నిరుడి రాజు, పిఎల్ ప్రసాద్, బుల్లెట్‌రవి, జాన్, గుడ్ల శీను, అర్జున్ ,సత్యం, రమేష్, గిరి మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుఎం.ఏ.కరీమ్, ఎం.ఏ. సమద్, షౌకత్ అలీ మున్నా,నజీర్, రహ్మాన్,ఖాజా, మొహ్మద్ గౌస్, ఎండి.గౌస్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా పోలీసు ఆత్మహత్య

**నూజివీడు** నూజివీడు పట్టణంలో 13వ వార్డులోనీ తన ఇంట్లో మహిళ పోలీస్ ఆత్మహత్య చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని బాపునగర్లో నివా స ఉంటున్న గుణదల శిరీష.ఆమె ఎన్టీఆర్ జిల్లా నున్న సచివాలయ పరిధిలో మహిళా పోలీస్ గా పనిచేస్తున్న గుణదల శిరీష (31) తన పుట్టింటి వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుం ది.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే శిరీష మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.శిరీష కుటుంబ సభ్యులు మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య మనస్పర్థలే ఆత్మహత్యకు కారణమని శిరీష ఆరోపిస్తున్నారు.సంఘటనా స్థలానికి చేరుకున్న నూజివీడు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మచిలీపట్నం** మచిలీపట్నం పెరేడ్ గ్రౌండ్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి ఆర్కే రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ప్రత్యేక వాహనం ద్వారా పెరేడ్ ను పరిశీలించారు. తరువాత రాష్ట్ర ప్రభుత్వం తరపున కృష్ణ జిల్లా ప్రజలను ఉద్దేశించి స్వాతంత్ర దినోత్సవ సందేశం అందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజా బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ అపిరాజత సింగ్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ జాషువా, జిల్లా జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక జిల్లా ప్రజలు పాల్గోన్నారు.

## 200 అడుగుల జాతీయ జెండా ర్యాలీ

**నరసాపురం** స్వతంత్ర సమరయోధుల కృషి వల్ల ఈ రోజున భారతదేశంలో స్వతంత్ర వేడుకలు నిర్వహించుకోవడం శ్రీసూర్య కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో శ్రీ సూర్య కళాశాల ఆధ్వర్యంలో 200 అడుగులు పొడవైన జాతీయ జెండాతో జాతీయ భావం చాటుతూ విద్యార్థులు ప్రదర్శన చేశారు.
ఆజాద్ కా అమృత్ మహోత్సవం హర్ ఘర్ తిరంగా లో భాగంగా చేసిన ఈ ప్రదర్శన పట్టణంలో ని పలు వీధులు గుండా అంబేద్కర్ కూడలికి చేరింది. ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయాలని నినాదాలు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పెనుగొండ మండల కార్యాలయం వద్ద ధర్నా

**ఆచంట** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం రామన్నపాలెం లో గత ప్రభుత్వంలో ఇచ్చిన 65 ఇల్లు పట్టాలను ప్రస్తుత పాలకులు రద్దుచేసి 60 వేల నుండి 80 వేల రూపాయలు ఇచ్చిన జగనన్న లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అర్హులైన పేద ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలను కోరుతూ పెనుగొండ మండల కార్యాలయం ఎదుట 65 మంది ఇళ్ల లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ హయాంలో ఇచ్చిన పట్టాలను నకిలీ పట్టాలుగా చిత్రీకరించి ఆ పార్టీ నాయకులకు పట్టాలను కట్టబెట్టాలని ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందజేసిన సన్ సీడ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అన్వేష్



కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రాముస్సిపల్ పరిధి లో వివిధ పత్రికా,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లోజర్నలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఏదో ఒకటి సహాయం చేయాలనే సదుద్దేశంతో మా హాస్పిటల్లో 50 శాతం రాయితీని కల్పిస్తూ, ఆగస్టు 15 భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వారికి హెల్త్ కార్డులు అందజేస్తున్నామని సన్ సీడ్ చైర్మన్ డాక్టర్ అన్వేష్ తెలిపారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ, నాగార్జున నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో ఉన్న సన్ సీడ్ హాస్పిటల్ ఆవరణలో మంగళవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ అన్వేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ముందుగా భారత స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నేను కూడా ఒక జర్నలిస్టు కుమారుడునే, జర్నలిస్టుల యొక్క సాధకబాధకాలు గుర్తించి, మా సన్ సీడ్ హాస్పిటల్ లో కాప్రా ప్రెస్ క్లబ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఏదో ఒకటి సహాయం చేయాలని ఆలోచనతో ఈరోజు హెల్త్ కార్డులను అందజేశామన్నారు. జర్నలిస్టులకు వైద్య రాయితీ తో కూడిన నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు, తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాయితీ కార్డులను జర్నలిస్టుల కుటుంబసభ్యులు సద్వినియోగంచేసుకోవాలన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శనిగరం అశోక్ మాట్లాడుతూ సన్ సీడ్ ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టులకు 50 శాతం రాయితీతో కార్డులను అందించడానికి ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా అస్పత్రి యాజమానానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్ సీడ్ హాస్పిటల్ సిఈవో రాములు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తేజస్విని, సూపరిండెంట్ డాక్టర్ భానుప్రకాష్, ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ లావణ్య, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వైష్ణవి, మార్కెటింగ్ మేనేజర్ పి.రాజు, సీనియర్ రిపోర్టర్ వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, కోశాధికారి బాల్ రెడ్డి, సీనియర్ రిపోర్టర్లు, ప్రెస్ క్లబ్ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది, కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జెండా పండుగ



శంషాబాద్, ( ప్రశ్న న్యూస్ ) స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం శంషాబాద్లో జాతీయ జెండాపండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శంషాబాద్ ఎయిర్పోర్ట్, చిన్న జీయర్ ఆశ్రమం, ప్రభుత్వ ప్రైవేటు, కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల, విద్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగింవి.



# చరిత్ర సృష్టించాం, ఆదర్శంగా నిలిచాం

ప్రారంభ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నాం. ఇప్పుడు వజ్రోత్సవాల సమాపన ఘట్టాన్ని కూడా అంతే ఘనంగా నిర్వహించు కుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి హృదయంలో దేశాభిమానం పెంపొందించే విధంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. రాష్ట్ర ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను. 75 ఏళ్ల స్వతంత్ర భారతం సాధించిన ప్రగతి గణనీయమైనదే అయినా, ఆశించిన లక్ష్యాలను, చేరవల్సిన గమ్యాలను మాత్రం ఇంకా చేరలేదనే చెప్పాలి. ప్రకృతి ప్రసాదించిన వనరులు, కష్టించి పనిచేసే ప్రజలు ఉన్నప్పటికీ పాలకుల అసమర్థత, భావదారిద్ర్యం ఫలితంగా వనరుల సద్వినియోగం జరగడంలేదన్నారు సీఎం కేసీఆర్. అన్నీఉండి కూడా ప్రజలు అకారణంగా అవస్థలు అనుభవిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, బలహీనవర్గాల జీవితాల్లో అలుముకొన్న పేదరికం ఇప్పటికీ తొలగిపోలేదు. వనరులను సంపూర్ణంగా వినియోగించుకొని ప్రగతి ఫలాలు అన్నివర్గాల అభ్యున్నతికి సమానంగా ఉపయోగపడిన నాడే సాధించుకున్న స్వాతంత్ర్యానికి సార్థకత అని సవినయంగా మనవి చేస్తున్నాను. దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో అహింసాయుతంగా, శాంతియుత పంథాలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు కేసీఆర్. సమైక్య పాలనలో తెలంగాణలోని అన్నిరంగాలూ విధ్వంసమైపోయాయి. నాటి తెలంగాణ నాయకత్వం సమైక్య నాయకులకు కొమ్ముకాస్తూ చేవచచ్చి చేష్టలుడిగి ప్రవర్తించడం వల్లనే తెలంగాణ తీవ్రమైన వివక్షకు, దోపిడీకి గురైంది. తెలంగాణ ప్రజలందరూ ఒక్కతాటిపై నిలిచి చేసిన సుదీర్ఘ ప్రజాఉద్యమం ఫలితంగా స్వరాష్ట్ర స్వప్నం సాకారమైందని కేసీఆర్ తెలిపారు. పది సంవత్సరాల కిందటి తెలంగాణలో దుర్భర పరిస్థితులు ఉండేవని ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్రయజ్ఞంగా నిర్వహించింది. నిజాయితీతో, నిబద్ధతతో, నిరంతర మేధోమథనంతో అవిశ్రాంతంగా శ్రమించింది. విధ్వంసమైపోయిన తెలంగాణను విజయవంతంగా వికాసపథం వైపు నడిపించిందని కేసీఆర్ చెప్పారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలు ఎరిగిన ప్రభుత్వం కనుక, దానికి అనుగుణంగా అన్నిరంగాలనూ ప్రక్షాళన చేసింది. అనతి కాలంలోనే తిరుగులేని ఫలితాలను సాధించింది. అనేక రంగాలలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టింది. దార్శనిక దృక్పథంతో, పారదర్శక విధానాలతో, అభివృద్ధిలో, సంక్షేమంలో కొత్త పుంతలు తొక్కింది. "తెలంగాణ ఆచరిస్తుంది – దేశం అనుసరిస్తుంది" అనే దశకు చేరుకొని దశాబ్ది ముంగిట సగర్వంగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. నేడు తెలంగాణ జీవన దృశ్యాన్ని చూస్తే నిరంతర విద్యుత్తు ప్రసారంతో వెలుగులు వెదజల్లుతున్నది. పంట కాల్వలతో, పచ్చని చేన్లతో కళకళలాడుతున్నది. మండే ఎండలలో సైతం చెరువులు మత్తడి దుంకుతున్నయి. వాగులు, వంకలు, వాటిపై నిర్మించిన చెక్ డ్యాములు నీటి గలగలలతో తొణికిసలాడుతున్నాయి. తరలివస్తున్న కాళేశ్వర జలధారలతో గోదావరి సతత జీవధారయై తెలంగాణ భూములను తడుపుతున్నది. ఒకనాడు చుక్క నీటికోసం అలమటించిన తెలంగాణ ఇపుడు ఇరవైకి పైగా రిజర్వాయర్లతో పూర్ణకలశం వలె తొణికిసలాడుతున్నదన్నారు. మూడు కోట్ల టన్నుల వరిధాన్యం దిగుబడితో నేడు తెలంగాణ దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా విలసిల్లుతున్నది. సంక్షేమంలో, అభివృద్ధిలో సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తున్నది. దశాబ్దకాలంలో తెలంగాణ సాధించిన అపూర్వ ప్రగతిని చూసి యావద్దేశం సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్నది. ఈ అద్భుతమైన పురోగమనం ఇదే రీతిన కొనసాగే విధంగా తెలంగాణ ప్రజలు తమ సంపూర్ణమైన ఆశీర్వాద బలాన్ని ఇదే రీతిన అందించాలని హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను అని తెలిపారు ప్రపంచంలో ఎక్కడైనా ఒక దేశం గానీ, ఒక రాష్ట్రం గానీ సాధించిన ప్రగతికి ప్రమాణంగా చూసే ప్రబల సూచికలు రెండు. తలసరి ఆదాయం, తలసరి విద్యుత్తు వినియోగం:ఈ రెండింటిలోనూ తెలంగాణ దేశంలో నంబర్ 1 స్థానంలో నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పటిష్టమైన క్రమశిక్షణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసింది. సంపద పెంచింది. ప్రజలకు పంచింది. దేశంలో స్థిరపడిన పెద్ద రాష్ట్రాలను అధిగమించి నూతన రాష్ట్రం తెలంగాణ 3 లక్షల 12 వేల 398 రూపాయల తలసరి ఆదాయంతో అగ్రస్థానంలో నిలిచింది.అదేవిధంగా తలసరి విద్యుత్తు వినియోగంలో జాతీయ సగటు అయిన 1,255 యూనిట్లను అధిగమించింది. దేశ సగటుకంటే 70శాతం అత్యధికంగా 2,126 యూనిట్ల సగటు వినియోగంతో తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ దేశంలోనే నంబర్ – 1 గా నిలిచింది.

## వెలుగు జిలుగుల తెలంగాణ

విద్యుత్తు రంగంలో తెలంగాణది స్ఫూర్తిదాయకమైన విజయగాథ. అనతికాలంలోనే అన్నిరంగాలకూ 24 గంటలపాటు, వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. విద్యుత్తు రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన అభివృద్ధి అన్నిరంగాలనూ ప్రభావితం చేసింది. రాష్ట్రం ప్రగతిపథంలో పయనించేందుకు నిరంతర విద్యుత్తు చోదకశక్తిగా పనిచేసింది.

## అతివృష్టి - సహాయ చర్యలు

రాష్ట్రంలో గత నెలలో అనూహ్యంగా, అసాధారణ స్థాయిలో భారీ వర్షాలు కురిసాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు అతివృష్టి పరిస్థితులను అంచనా వేస్తూ, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి,ఆయా ప్రదేశాలకు సుశిక్షితులైన సిబ్బందినీ, పడవలనూ, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలను, భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లను వినియోగించింది. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయ శిబిరాలు ఏర్పాటుచేసి ఆదుకున్నది. తక్షణ సహాయ చర్యల కోసం ప్రభుత్వం 500 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఊహించనిరీతిలో కుంభవృష్టి కురిసి, వరదలు సంభవించినా, ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకొని ప్రాణ నష్టాన్ని, ఆస్తినష్టాన్నిచాలావరకు నివారించగలిగింది. అతివృష్టి కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుంది. దెబ్బతిన్న ఇళ్ళకు గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం సాయం అందిస్తుంది. వరదలలో కోతకు గురైన పొలాల సంఖ్యను అంచనా వేయడం జరుగుతున్నది. జూన్, జూలై మాసాల్లో వర్షపాతంలో కలిగిన లోటును ఈ భారీ వర్షాలు భర్తీ చేశాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాలూ నిండుకుండలుగా మారాయి. ఈసారి వరిసాగు రికార్డు స్థాయిలో 64 లక్షల 54 వేల ఎకరాలకు పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. పంటలు దెబ్బతిన్న రైతులు మళ్లీ విత్తనాలు వేసుకొనేందుకు వీలుగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నాం. ఈ సందర్భంగా బాధితులకు ప్రభుత్వం అన్నివేళలా బాసటగా నిలుస్తుందని తెలియజేస్తున్నాను.

## రైతు సంక్షేమం

రైతు సంక్షేమం వర్ధిల్లుతున్న రాష్ట్రంగా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. సమైక్య పాలన సృష్టించిన వ్యవసాయ సంక్షోభం నుంచి తెలంగాణను సత్వరమే బయటపడేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం వడివడిగా చర్యలు తీసుకున్నది. స్వరాష్ట్రం ఏర్పడిన మరుక్షణమే అప్పటివరకు రైతులకున్న పంట రుణాలను సంపూర్ణంగా మాఫీ చేసింది. రెండోసారి అధికారంలోకి రాగానే మరోసారి పంటరుణాల మాఫీ చేపట్టింది. మొత్తంగా తొమ్మిదిన్నరేళ్ల కాలంలో రెండు దశల్లో రాష్ట్రంలోని రైతులకు చెందిన దాదాపు 37 వేల కోట్ల రూపాయల పంట రుణాలను మాఫీ చేసింది. దేశం మొత్తంమీద రైతులను ఈ తరహాలో రుణ విముక్తులను చేసిన ప్రభుత్వం మరొకటి లేదని నేను సగర్వంగా ప్రకటిస్తున్నాను. రైతు సంక్షేమంలో తెలంగాణకు సాటి రాగల రాష్ట్రం దేశంలో మరొకటి లేదని సవినయంగా తెలియజేస్తున్న. మిషన్ కాకతీయ, పెండింగు ప్రాజెక్టుల నిర్మాణం, కాళేశ్వరం వంటి భారీ ఎత్తిపోతల ప్రాజెక్టుతోపాటు ఇతర మధ్యతరహా, చిన్న ప్రాజెక్టుల నిర్మాణం, ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం తదితర చర్యల ద్వారా తెలంగాణ ప్రభుత్వం సాగునీటిరంగంలో స్వర్ణయుగాన్ని సృష్టించింది. 24 గంటల ఉచిత విద్యుత్తు, సకాలంలో ఎరువులు, విత్తనాల సరఫరా, రైతు బంధు, రైతు బీమా, పంట రుణాల మాఫీ తదితర సంక్షేమ చర్యలతో వ్యవసాయరంగాన్ని అద్భుతంగా స్థిరీకరించి, భారత దేశ వ్యవసాయ రంగ చరిత్రలో అపూర్వ ఘట్టాన్ని ఆవిష్కరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ ఏలుబడిలో సాగుబడి సుసంపన్నమైంది. ధాన్యం దిగుబడి 3 కోట్ల టన్నులకు చేరుకున్నది. సమైక్య రాష్ట్రంలో వరి ఉత్పత్తిలో 15వ స్థానంలో ఉన్న తెలంగాణ నేడు పంజాబును ఢీకొంటూ దేశంలోనే ప్రథమ స్థానానికి పోటీపడుతున్నది. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఇంతటి ఔన్నత్యాన్ని సాధిస్తుంటే, కొంతమంది అల్పబుద్ధిని ప్రదర్శిస్తూ రైతు సంక్షేమ చర్యలకు వక్రభాష్యాలు చెబుతున్నారు. వ్యవసాయానికి మూడుగంటల విద్యుత్తు సరఫరా చాలని విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. వీరి రైతు వ్యతిరేక వైఖరికి ప్రజలే తగు విధంగా సమాధానం చెబుతారని విశ్వసిస్తున్నాను. సమైక్య రాష్ట్రంలో భయంకరమైన బాధలు అనుభవించి వలసల జిల్లాగా పేరుపడి గోసెల్లదీసిన పాలమూరుతోపాటు రంగారెడ్డి జిల్లా రైతుల కష్టాలు కడతేర్చేందుకు ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించింది. 12 లక్షల ఎకరాలకు నీళ్లివ్వడంతోపాటు, 1200 గ్రామాలకు తాగునీరందించే అమృతప్రాయమైన ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు గ్రీన్ ట్రిబ్యునల్లో కేసులు వేసి విపక్ష నాయకులు తమ వికృత మనస్తత్వాన్ని బయట పెట్టుకున్నారు.తమ అల్పమైన రాజకీయ ప్రయోజనాల కోసం పాలమూరు రంగారెడ్డి జిల్లాల ప్రజలను ఉసురు పోసుకోవడానికి సిద్ధపడ్డారు. అయితే, న్యాయం ఎన్నటికైనా గెలుస్తుంది అన్న నమ్మకంతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాల ఫలించాయి. విద్రోహ మనస్తత్వంతో విపక్షాలు పెట్టిన కేసులు వీగిపోయాయి. ఇటీవలనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణానికి పర్యావరణ అనుమతులు లభించాయని సంతోషంగా తెలియజేస్తున్నాను. ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న పెద్ద అవరోధం తొలగిపోయింది కనుక సత్వరమే సాగునీటి కాల్వల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టుదల వహించి, అతి త్వరలోనే ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి, పాలమూరు రంగారెడ్డి జిల్లాలను సంపూర్ణంగా పచ్చని పంటల జిల్లాలుగా తీర్చిదిద్దుతుందని హామీ ఇస్తున్నాను. తాగునీటి అవసరాల కోసం రాబోయే కొద్దిరోజుల్లోనే రిజర్వాయర్లకు నీటి ఎత్తిపోతలను ప్రారంభిస్తామని మనవి చేస్తున్నాను. పోడు భూములకు పట్టాలు దశాబ్ది వేడుకల వేళ ఆదివాసీ, గిరిజనుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ ప్రభుత్వం వారిలో ఆనందం నింపింది. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ 1 లక్షా 50 వేల మంది ఆదివాసీ, గిరిజనులకు 4 లక్షల ఎకరాలకుపైగా పోడు భూములపై యాజమాన్య హక్కులు కలిగించింది. వారందరికీ రైతుబంధు పథకాన్ని సైతం వర్తింపజేస్తూ పంట పెట్టుబడి సాయం అందించింది. పోడు భూముల కోసం జరిగిన ఆందోళనల్లో నమోదైన కేసుల నుంచి విముక్తులను చేసింది.

## డబుల్ బెడ్రూం ఇండ్లు - గృహలక్ష్మి పథకం

గతంలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన నివాసం చాలీచాలని ఒకే ఒక్క ఇరుకుగది. అందుకు భిన్నంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా రెండు పడకగదులతో ఇండ్లు నిర్మించి ఉచితంగా అందిస్తున్నది. దీన్ని ఒక నిర్విరామ ప్రక్రియగా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. హైదరాబాద్ మహానగరంలో నిర్మాణం పూర్తిచేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 1 లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వం నేటి నుంచే అర్హులైన పేదలకు అందజేస్తున్నది. సొంతంగా స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదల కోసం ప్రభుత్వం గృహలక్ష్మి అనే పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం కింద లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి మూడు దశల్లో మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నది. ముందుగా, ప్రతీ నియోజకవర్గంలో 3 వేలమందికి ఈ ప్రయోజనం చేకూరుస్తున్నది. ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి గృహలక్ష్మి పథకంలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించింది.

## ఇంటింటికీ సురక్షిత జలాలు

తాగునీటి సమస్యను సంపూర్ణంగా పరిష్కరించిన రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమే. మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఇండ్లల్లో ఉచితంగా ప్రభుత్వమే నల్లాలను బిగించి, సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని ఉచితంగా సరఫరా చేస్తున్నది. ఇప్పుడు రాష్ట్రంలో వీధి నల్లాల అవసరం లేకుండా పోయింది. మహిళలు బిందెలతో వీధివీధి తిరగాల్సిన దుర్గతి తొలగిపోయింది. మిషన్ భగీరథకు నేషనల్ వాటర్ మిషన్ అవార్డు, జల్ జీవన్ అవార్డులతో సహా అనేక అవార్డులు, ప్రశంసలు లభించాయి. తెలంగాణ ఫ్లోరోసిస్ రహిత రాష్ట్రంగా మారిందని కేంద్రం పార్లమెంటు వేదికగా ప్రకటించింది.

## సమస్త జనులకూ సంక్షేమ ఫలాలు

దళితుల నుంచి బ్రాహ్మణుల వరకు సమాజంలోని అన్నివర్గాల పేదలకూ సంక్షేమ ఫలాలను అందజేస్తూ తెలంగాణ సమ్మిళిత అభివృద్ధిని సాధిస్తున్నది. తరతరాలుగా పేదరికంలో మగ్గిపోతూ వివక్షకు గురవుతున్నదళితజాతి స్వావలంబన కోసం ప్రభుత్వం తెలంగాణ దళితబంధు పథకం అమలు చేస్తున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద నగదు బదిలీ పథకంగా దళితబంధు దేశానికి దిక్సూచిగా నిలిచింది. ఈ పథకం ద్వారా ప్రయోజనాలు అందుకున్న కుటుంబాల విజయగాథలు నేడు దేశమంతటా ప్రతిధ్వనిస్తున్నాయి. దళిత కుటుంబం తమకు నచ్చిన, వచ్చిన వృత్తి లేదా వ్యాపారాన్ని చేపట్టడం కోసం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 10 లక్షల రూపాయల భారీ ఆర్థిక సహాయాన్ని నూటికి నూరుశాతం గ్రాంటుగా ప్రభుత్వం అందిస్తున్నది. ప్రభుత్వ లైసెన్సుతో చేసే లాభదాయక వ్యాపారాల్లో దళితులకు 15శాతం రిజర్వేషన్ను కల్పిస్తున్నది. లబ్ధిపొందిన కుటుంబం ఏదైనా ఆపదకు గురై ఆర్థికంగా కుంగిపోయే పరిస్థితి వస్తే ఆదుకునేందుకు ప్రభుత్వం దళిత రక్షణ నిధిని సైతం ఏర్పాటు చేస్తున్నది. ఇదే తరహాలో బలహీన వర్గాల్లోని వృత్తిపనుల వారికీ, మైనారిటీ వర్గాలకూ కుటుంబానికి లక్ష రూపాయల వంతున ప్రభుత్వం గ్రాంటు రూపంలో ఆర్థిక సహాయం అందిస్తున్నది. దేవాలయాలకు ధూపదీప నైవేద్యం పథకం కింద అందించే మొత్తాన్ని ప్రభుత్వం 6 వేల నుంచి 10 వేల రూపాయలకు పెంచడంతోపాటు, ఈ పథకం వర్తించే ఆలయాల సంఖ్యను కూడా పెంచింది. ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం గొల్ల కుర్మలకుభారీ ఎత్తున గొర్రెల పంపిణీ, మత్స్యకారులకోసం చేపల పెంపకం వంటి చర్యలు చేపట్టింది. గీత కార్మికులకు ఈత, తాటి చెట్లపై పన్ను రద్దు చేసింది. పాత బకాయిలు మాఫీ చేసింది. మద్యం దుకాణాల లైసెన్సుల్లో గౌడ సోదరులకు 15శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నది. రైతు బీమా తరహాలో గీతన్నలకు సైతం పైసా భారం లేకుండా 5 లక్షల బీమా కల్పించింది.

## నేతన్నలకు వరాలు

నేత కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం వారికోసం అనేక సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చింది. నూలు రసాయనాలపై 50శాతం సబ్సిడీని అందజేస్తూ నేతన్నకు చేయూతనిస్తున్నది. గుంటమగ్గాల స్థానంలో ఫ్రేమ్ మగ్గాలు అందించడం కోసం "తెలంగాణ చేనేత మగ్గం" అనే కొత్త పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నది. నేతన్నలకు సైతం పైసా భారం లేకుండా 5 లక్షల రూపాయల బీమాను కల్పిస్తున్నది.

## దివ్యాంగులకు పెన్షన్ పెంపు

తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ఆసరా పెన్షన్లను వాసిలోనూ, రాశిలోనూ పెంచింది. అసహాయులకు జీవన భద్రతకోసం అందించే పెన్షన్ను 200 నుంచి 2,016 రూపాయలకు పెంచింది. 2014 నాటికి ఆసరా లబ్దిదారుల సంఖ్య కేవలం 29 లక్షలు. నేడు ఆసరా పెన్షన్లు అందుకుంటున్న లబ్దిదారుల సంఖ్య 44 లక్షలు. వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులతో పాటు బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, పైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులకు కూడా తెలంగాణ ప్రభుత్వం ఆసరా పెన్షన్ సౌకర్యం కల్గించింది. పెన్షన్ పొందేందుకు వయో పరిమితిని 60 నుంచి 57 ఏండ్లకు తగ్గించింది. ప్రభుత్వం ఇటీవల దివ్యాంగుల పెన్షన్ను 3016 నుంచి 4016 రూపాయలకు పెంచింది. తద్వారా దివ్యాంగుల బతుకుల్లో మరింత ధీమాను నింపింది.

## ప్రభుత్వంలో ఆర్టీసీ సిబ్బంది విలీనం

తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆర్టీసీని బలోపేతం చేయడం కోసం, సంస్థ ప్రయోజనాలు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏడాదికి 1500 కోట్ల రూపాయలను ప్రభుత్వమే బడ్జెట్లో అందిస్తూ వచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంస్కరణల ఫలితంగానే ఆర్టీసీ సంస్థ గతంలో కంటే ఇప్పుడు కొంత మెరుగైన ఫలితాలను సాధించగలుగుతోంది. కానీ, నష్టాలు మాత్రం తప్పడంలేదు. అయినా ఆర్టీసీ సంస్థను కాపాడాలి, అందులో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం చూడాలనే లక్ష్యంతో 43 వేల 373 మంది ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఆందోళన చెందుతున్న సంకుచిత శక్తులు ఆర్టీసీ బిల్లును అడ్డుకోవడానికి విఫల ప్రయత్నాలు చేశాయి. కానీ, వారి ప్రయత్నాలను వమ్ముచేస్తూ అసెంబ్లీలో ఆర్టీసీ బిల్లు విజయవంతంగా ఆమోదం పొందింది. ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం నిండింది.

## వైద్యారోగ్య రంగంలో అద్భుత ప్రగతి

రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి తెలంగాణ ప్రాంతంలో కేవలం మూడే వైద్య కళాశాలలు ఉండేవి. వీటిలో ఉస్మానియా, గాంధీ వైద్య కళాశాలలు ఉమ్మడి రాష్ట్రం ఏర్పడక ముందు నుంచీ ఉన్నవే. ఉమ్మడి రాష్ట్ర పాలకులు తెలంగాణ ఉద్యమ ఒత్తిడికి తలొగ్గి ఆదిలాబాద్, నిజామాబాదులో వైద్య కళాశాలలు ఏర్పాటు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకొక వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలనే విధాన నిర్ణయం తీసుకొని స్వల్పకాలంలోనే 21 వైద్య కశాళాలలను ప్రారంభించి చరిత్ర సృష్టించింది. మరో 8 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఇటీవలనే క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఇవి కూడా త్వరలోనే ప్రారంభించి, రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు లక్ష్యాన్ని ప్రభుత్వం పరిపూర్తిచేయబోతున్నది. వైద్య ఆరోగ్యరంగంలో తెలంగాణ అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న పథకాలు అద్భుతమైన ఫలితాలు అందించాయి. వైద్య ఆరోగ్యరంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టాయి. కోట్లాది మంది దృష్టి లోపాలను సరిదిద్దిన కంటి వెలుగు కార్యక్రమం, ఉచిత డయాలసిస్ సేవా కేంద్రాల ఏర్పాటు, ఉచిత డయాగ్నస్టిక్ సెంటర్ల ఏర్పాటు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ల పంపిణీ, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల ఏర్పాటు మొదలైన కార్యక్రమాలు అద్భుత ఫలితాలను సాధిస్తూ యావద్దేశానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. పెరిగిన అవసరాలకు తగినట్లుగా హైదరాబాద్ నగరం నాలుగు వైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించుకుంటున్నాం. వరంగల్ నగరంలో 1100 కోట్లతో రెండువేలకు పైగా పడకల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతున్నది. మరో 2 వేల పడకల ఏర్పాటుతో "నిమ్స్"ను విస్తరించు కుంటున్నాం. ఇందుకోసమై నిర్మించే నూతన భవనానికి ఈ మధ్యే నేను శంకుస్థాపన చేశాను. 108, 104 సేవలను పెంచాలనే ఉద్దేశంతో ఇటీవలనే కొత్తగా 466 వాహన సేవలను ప్రారంభించుకున్నాం. ఫోన్ చేసిన 15 నిముషాల లోపు ఈ వాహనాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చి సేవలందిస్తున్నాయి.

## అనాథల పిల్లలకు అండదండలు

60 ఏండ్ల సమైక్య రాష్ట్రంలో అనాథ పిల్లల సంరక్షణ కోసం ఒక విధానమంటూ లేకపోవడం అత్యంత విషాదకరం. పరిపాలనలో మానవీయ పరిమళాలు వెదజల్లుతున్న తెలంగాణ ప్రభుత్వం అనాథల పిల్లల సంరక్షణ బాధ్యతను సంపూర్ణంగా స్వీకరించింది. వారిని "స్టేట్ చిల్డ్రన్" గా పేర్కొంటూ ఉన్నతమైన, ఉదాత్తమైన పద్ధతిలో "ఆర్ఫన్ పాలసీ" రూపొందించింది. ఇకపై అనాథ పిల్లలను రాష్ట్ర ప్రభుత్వమే అక్కున చేర్చుకుంటుంది. ముఖ్యంగా అనాథలైన ఆడపిల్లలకు పూర్తి రక్షణ కల్పించడంతోపాటు, వారికి విద్యాబుద్ధులు నేర్పించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవరకూ ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది.

## ఉద్యోగులకు ఉత్తమ పీఆర్సీ

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం విషయంలో కూడా తెలంగాణ మిగతా రాష్ట్రాలకన్నా ఎంతో ముందున్నది. నేడు దేశంలో అత్యధిక వేతనాలు పొందుతున్నది తెలంగాణ ఉద్యోగులే అని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. రాష్ట్రం అవతరించిన వెంటనే ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంటు ఇచ్చుకున్నం. ఇప్పటివరకూ రెండు పీఆర్సీల ద్వారా 73 శాతం ఫిట్మెంట్ అందించుకున్నం. కరోనా విజృంభణ ఆర్థిక వ్యవస్థ మీద తీవ్ర ప్రభావం చూపించిన తరుణంలోనూ ఉద్యోగులకు మెరుగైన ఫిట్ మెంట్ నే అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ ఉద్యోగులతోపాటుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సైతం వేతనాల పెంపుదలను వర్తింపచేసింది. త్వరలోనే కొత్తగా పీఆర్సీ నియమించి, ఉద్యోగుల వేతనాలను పెంచుతామని, అప్పటివరకూ మధ్యంతర భృతిని చెల్లిస్తామని ఇటీవలి శాసనసభా సమావేశాల్లో నేను స్వయంగా ప్రకటించాను. గత ప్రభుత్వాలు నష్టాలపాలు చేసిన సింగరేణి సంస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం చక్కదిద్దింది. కంపెనీ టర్నోవర్ ను 12 వేల కోట్ల నుంచి 33 వేల కోట్లకు పెంచింది. సింగరేణి కార్మికులకు ఈసారి దసరా, దీపావళి పండుగల బోనస్ గా వెయ్యి కోట్లు పంపిణీ చేయబోతున్నదని తెలియజేయడానికి నేను ఎంతగానో సంతోషిస్తున్నాను.

## వీ.ఆర్.ఏ.లకు పేస్కేల్

నీరటి, మస్కూరీ, లష్కర్ వంటి కాలంచెల్లిన పేర్లతో పిలవబడుతూ, ఫ్యూడల్ వ్యవస్థకు అవశేషంగా మిగిలిన వీ.ఆర్.ఏ.లకు ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రతిపత్తిని కలిగించింది తెలంగాణ ప్రభుత్వం. వీరి సేవలను క్రమబద్ధీకరిస్తూ పేస్కేలు అమలు చేసింది. వీరందరినీ విద్యార్హతలు, సామర్థ్యాలను బట్టి ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో సర్దుబాటు చేసేందుకు ప్రభుత్వం కొత్తగా 14,954 పోస్టులను మంజూరుచేసింది.

## పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ

గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సర్వీసులను కూడా క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ పల్లెలు మరింత గుణాత్మకంగా మార్పుచెంది, ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధిచెందేలా పంచాయతీ కార్యదర్శులు ద్విగుణీకృత ఉత్సాహంతో నిరంతర కృషిని కొనసాగించాలని కోరుతున్నాను.

## హైదరాబాద్ నలుమూలలకు మెట్రో

విశ్వనగరంగా దినదినాభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించి, సిగ్నల్ ఫ్రీ సిటీగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 67 వేల 149 కోట్ల రూపాయల వ్యయంతో స్ట్రాటెజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంను అమలు చేస్తున్నది. ఎస్సార్డీపీ కింద 42 కీలక రహదారులు, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు, ఆర్వోబీల అభివృద్ధిని చేపట్టింది. వీటిలో చాలాభాగం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. 275 కోట్ల రూపాయలతో 22 లింక్ రోడ్ల నిర్మాణం కూడా ప్రభుత్వం పూర్తిచేసింది. పెరుగుతున్న ప్రజా రవాణా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ మహానగరం నలువైపులకూ మెట్రో రైలును విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 69 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయపరచి ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న అన్ని జంక్షన్ల నుంచి హైదరాబాద్ ను అనుసంధానం చేస్తూ, నేరుగా ఎయిర్ పోర్టుకు చేరుకొనే విధంగా మెట్రో రైలును విస్తరించాలని ప్రణాళిక రూపొందించింది. వచ్చే మూడు, నాలుగేళ్లలో ఈ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యం నిర్దేశించింది.కొత్త ప్రతిపాదనలతో హైదరాబాద్ లో 415 కిలోమీటర్లకు మెట్రో సౌకర్యం విస్తరిస్తుంది.

## పల్లె ప్రగతి - పట్టణ ప్రగతి

పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో నేడు తెలంగాణ గ్రామాలు, పట్టణాలు చక్కని మౌలిక వసతులతో, పరిశుభ్రతతో, పచ్చదనంతో అలరారుతున్నాయి. మన గ్రామాలు, పట్టణాలు దేశస్థాయిలో మన రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలను చేకూర్చి పెడుతున్నాయి. ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా 13 జాతీయ అవార్డులను మన స్థానిక సంస్థల ప్రతినిధులు అందుకోవడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణం.

## విద్యారంగ వికాసం

దేశవ్యాప్తంగా చూస్తే, గురుకుల విద్యలో తెలంగాణకు సాటిరాగల రాష్ట్రం మరొకటి లేదు. రాష్ట్రంలో నేడు వెయ్యికి పైబడి గురుకుల జూనియర్ కళాశాలలు కొలువుదీరటం బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సృష్టించిన నూతన చరిత్ర.భావి భారత పౌరులు బలంగా ఆరోగ్యంగా ఉండాలనే సత్సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం హాస్టళ్లలోనూ, మధ్యాహ్న భోజన పథకం కింద అన్ని పాఠశాలలలోనూ విద్యార్థినీ విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడుతున్నది. హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను సైతం పెంచింది. మన ఊరు – మన బడి, మన బస్తీ – మన బడి పేరుతో ప్రభుత్వం రాష్ట్రంలోని 26 వేలకు పైగా పాఠశాలలను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నది. ప్రభుత్వం తీసుకున్న వివిధ ప్రోత్సాహక చర్యలతో రాష్ట్రంలోని అన్ని విద్యాలయాలు ఉత్తీర్ణతలో మంచి ఫలితాలను సాధిస్తున్నాయి. డబ్బులేని కారణంగా పేద విద్యార్థులెవరూ ఉన్నత విద్యకు దూరం కావద్దనే ఉదాత్తలక్ష్యంతో ప్రభుత్వం 20 లక్షల రూపాయల ఓవర్సీస్ స్కాలర్ షిప్ ను అందిస్తున్నది. నేడు వేలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వివిధ దేశాలలో ఉన్నతమైన చదువులు చదువుకోవడం ప్రభుత్వ సంకల్ప సిద్ధికి నిదర్శనం.

## ప్రజలకు చేరువగా పాలన

పరిపాలనను వికేంద్రీకరించి ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం పాలనా సంస్కరణలు చేపట్టింది. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. అన్ని జిల్లాలలో సకల సౌకర్యాలతో సమీకృత కలెక్టరేట్లు నిర్మించింది. గిరిజనుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ తండాలకు, గూడాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించింది.

## పారిశ్రామిక, ఐటీ రంగాల్లో తెలంగాణ మేటి

పరిశ్రమలకు అనుమతి మంజూరు ప్రక్రియలో అలసత్వానికి, అవినీతికి అవకాశం లేకుండా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన టీఎస్ఐపాస్ చట్టం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. దీనికితోడు 24 గంటల నిరంతర విద్యుత్తు పారిశ్రామిక రంగంలో నూతనోత్తేజాన్ని నెలకొల్పింది. నేడు తెలంగాణ జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా, పరిశ్రమలకు స్వర్గధామంగా మారింది. 2 లక్షల 51 వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు వచ్చాయి. పారిశ్రామిక రంగంలో గత తొమ్మిదిన్నరేండ్లలో 17 లక్షల 21 వేల మందికి ఉపాధి లభించింది. ఐటీ రంగంలోనూ తెలంగాణ మేటిగా నిలుస్తున్నది. తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్రంలో 3 లక్షల 23 వేల 39 మంది ఐటీ ఉద్యోగులు ఉండగా, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 6 లక్షలకు పైగా ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. 2014 నాటికి ఐటీ ఎగుమతులు 57 వేల 258 కోట్ల రూపాయలు కాగా, 2014 నుంచి 2023 నాటికి 2 లక్షల 41 వేల 275 కోట్లకు పెరిగాయి. ఐటీ రంగాన్ని ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్, సిద్ధిపేట వంటి ద్వితీయశ్రేణి నగరాలకు కూడా విస్తరింపజేస్తూ, ప్రభుత్వం ఐటీ టవర్స్ ను నిర్మించింది. తద్వారా గతానికి భిన్నంగా అభివృద్ధిని సైతం వికేంద్రీకరిస్తున్నది.

## పేదరికం తగ్గుముఖం

"సంపద పెంచు – ప్రజలకు పంచు" అనే సదాశయంతో "తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో పేదరికం తగ్గుతున్నదనీ, తలసరి ఆదాయం పెరుగుతున్నదనీ" నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన బహుముఖీయ పేదరిక సూచీ స్పష్టం చేసింది. జాతీయ స్థాయిలో నమోదయిన సగటు పేదరికంతో పోల్చిచూస్తే తెలంగాణలో పేదరికం అందులో మూడోవంతుగా నమోదైంది. ఈ నివేదిక ప్రకారం 2015–16 నాటికి తెలంగాణలో 13.18 శాతంగా ఉన్న పేదరికం, 2019–21 నాటికి 5.88 శాతానికి దిగివచ్చింది. అంటే, ఏకంగా 7.3 శాతం పేదరికం కనుమరుగైంది. బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర, సమ్మిళిత, సమీకృత అభివృద్ధిని సాధిస్తూ పురోగమిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, నగర ప్రాంతాల్లోనూ ఏకకాలంలో మౌలిక వసతుల కల్పన చేస్తూ సమగ్ర దృక్పథాన్ని అవలంబిస్తున్నది. దళిత బడుగు, బలహీన వర్గాలు, రైతాంగం మొదలుకొని అగ్రవర్ణ పేదల వరకూ అందరికీ సంక్షేమ ఫలాలను అందజేస్తూ, సమ్మిళిత అభివృద్ధిని సాధిస్తున్నది.

వికేంద్రీకరణను ఒక విలువగా పాటిస్తూ పరిపాలనలో సంస్కరణలు చేసింది. అదే విధంగా పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేస్తూ అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నది. అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ పేదవర్గాలను ఆదుకుంటున్నది. అందుకే నేడు దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం తెలంగాణ అభివృద్ధి నమూనాకు జై కొడుతున్నారు. అతి పిన్న రాష్ట్రం తెలంగాణ అభివృద్ధి మోడల్ గురించి ఇప్పుడు దేశమంతటా విస్తృతంగా చర్చ జరుగుతూ ఉండటం మనందరికీ గర్వకారణం. ఇది తెలంగాణ ప్రభుత్వ ప్రతిభకూ, పటిమకూ తిరుగులేని నిదర్శనం.

మీ అందరికీ మరోమారు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాతంత్ర పోరాట స్ఫూర్తినీ, విలువలను ముందుకు తీసుకుపోయే క్రమంలో యావత్ భారతజాతి ఒక్కటిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత స్వాతంత్రం వజ్రోత్సవ సమాపన వేడుకలను విజయవంతం చేయవలసిందిగా రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తూ ముగిస్తున్నాను అని సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## 77 స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో గోపు రమణారెడ్డి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఏడో వార్డులో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి సీనియర్ నాయకుడు గోపు రమణారెడ్డి.డిఫెన్స్ఎక్స్ సర్వీస్ మెన్ అండ్ ఫ్యామిలీస్ వెల్ఫేర్ వాలంటరీ సొసైటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఏర్పాటు చేశారు గోపు రమణారెడ్డి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఐపిఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజిపి జైళ్ల శాఖ డాక్టర్.గోపినిథ్పాల్గొన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూ దేశంలో యువత శక్తితో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.ఈనేపధ్యంలో బిజెపి సీనియర్ నాయకుడు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో నిన్న ఆషా ఆఫీసర్స్ కాలనీ వద్ద బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం, అలాగే నాతో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అదిగాక డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అండ్ ఫ్యామిలీస్ వెల్ఫేర్ వాలంటరీ సొసైటీ ఆధ్వర్యంలోరెండొందల మంది యువకులు బైక్ ర్యాలీ లో పాల్గొని దేశభక్తిని చాటారు.నిజంగా ఈ ర్యాలీలో పాల్గొన్న యువత చేతిలోజాతీయ జెండా చూస్తుంటే దేశ రాజధాని ఎర్ర కోటలో సైనికులు వందనం చేస్తున్నట్లు కనులు విందుగా ఉందన్నారు మాజీ డిజిపి గోపినాథ్.ఈ ర్యాలీ నేర్మేడ్మెంట్ నుంచి మొదలై వినాయక నగర్, గౌతం నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్,మౌ లాలి వరకు కొనసాగిన ర్యాలీలో ప్రతి పౌరుడు జై భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు.అలాగే నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, తనకు తోచిన రీతిలో పదిమందిని అందుకుంటూ, అందరి మనసుల్లో గోపు అన్న ముద్ర వేసుకున్న గోపు రమణారెడ్డి కి అభినందనలు తెలియజేశారు.అలాగే ర్యాలీ అనంతరం అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.

## సుభాష్ నగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఆటో యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం హ్యాపీ లెర్నింగ్ ప్లే స్కూల్‌లో కూడా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశం పట్ల అంకితభావంతో మెలగాలని, స్వాతంత్ర్యోద్యమ నాయకుల జీవిత చరిత్రలను చదివి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ హరిదేవ్ సింగ్, కిరణ్ రెడ్డి, పల్లసింగ్, కన్న తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ వద్ద అధ్యక్షులు గడ్డమీద అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి అందరికీ స్వీట్లు పంచి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గడ్డమీద అశోక్ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం, మన స్వేచ్ఛ కోసం ఎంతోమంది మహానుభావులు ప్రాణాలను సైతం త్యాగం చేశారని, నేడు వారు ఇచ్చిన ఈ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను పాలకులు మంచి కోసం కాకుండా చెడు కోసం ఉపయోగిస్తున్నారన్నారు. చిన్నతనం నుండే ప్రతి ఒక్కరు దేశం భక్తి పట్ల అంకిత భావంతో మెలగాలని, ప్రతి ఒక్కరూ స్వాతంత్రోద్యమ నాయకుల జీవిత చరిత్రలు చదివి వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, భావి భారత పౌరులుగా ఎదగాలని అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రమేష్, నాగరాజు, శివకుమార్, వెంకట్, సంజీవరెడ్డి, నామ మోహన్, రజిని, సౌభాగ్యవతి, ప్రసాద్, దీపక్, కృష్ణ పంతులు, బాలరాజు, సాయి, ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరథి కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ డివిజన్ పరిధిలో గల భాగ్యరథి జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహానుభావులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రతీ ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకుని భారతీయులంతా ఒక్కటే అనే ఐకమత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో, కళారంగంలో, ఇతర రంగాల్లో కూడా రాణించి దేశానికి, వారి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రామకృష్ణ, రమేష్ బాబు, గోవిందరెడ్డి, నల్ల జైశంకర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.సీ 2వ డివిజన్ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం నిజాంపేట్ కార్పొరేషన్ 2 డివిజన్‌లోని ఆయా కాలనీల్లో, సర్కిళ్లలో వెల్ఫేర్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి స్థానికులతో కలిసి జాతీయ గీతాలాపన చేసి నినాదాలు చేశారు. ముందుగా ప్రగతి నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీల గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్‌తో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేషన్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 2వ డివిజన్‌లోని పంచతత్వ పార్క్ వద్ద కార్పొరేటర్ జెండాను జాతీయ జెండా ఎగరవేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. సాయి కృష్ణ కాలనీ, చందు ఆర్కే లేఔట్ సర్కిల్, వావ్ కిడ్స్ స్కూల్, ఆర్కే లేఔట్, లోహిత రెసిడెన్సీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కార్పొరేటర్ దివాకర్ పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. లోహిత రెసిడెన్సి నుండి ఝాన్సీ లక్ష్మీబాయి పార్క్ వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి డివిజన్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సుబ్రహ్మణ్య ప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా మేయర్ కొలన్ నీల గోపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, 2వ డివిజన్ ఉపాధ్యక్షుడు భాస్కరాచారి, కోశాధికారి వేణు, బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర్మేందర్, రాష్ట్ర మహిళా నాయకురాలు పద్మ, డివిజన్ నాయకులు దార్కోల్ శ్రీనివాసరావు, గణపతి, వీర ప్రతాప్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, సుబ్రహ్మణ్య ప్రసాద్, సత్యనారాయణ, మహిళలు, పిల్లలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మమహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య

### -సర్పంచ్ పిండికూరు మౌనిక రెడ్డి



ఓజిలి( ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఓజిలి మండలం లోని మాచవరం సచివాలయంలో సర్పంచ్ పిండుకూరు మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బందితో కలిసిజాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సభను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ మండల ప్రజలకు అధికారులకు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అందరికీ 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగ ఫలితమే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పేల్చేందుకు కారణమని అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు.అలాగే ఎన్నడూ లేనటువంటి విధంగా మన ప్రభుత్వం అధికారం లోకి వచ్చాకముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సహకారంతో కనివిని ఎరుగని రీతిలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఓజిలి మండలాన్ని అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పిండుకూరు మధు రెడ్డి,మాచవరం ఎంపీటీసీ సంధ్యారాణి, అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా మూర్తికి సేవ పురస్కారం

### - 77 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్బంగా ఉత్తమ సేవలుఅందించిన అధికారులకు పురస్కారం

### - ఉత్తమ సేవకుడు ఆర్డీవో కిరణ్ కుమార్ కు సేవా పురా ష్కారం



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) మన చుట్టూ ఎన్నో రకాల సౌకర్యాలు ఉన్నా.. వాటి వైపు కనీసం కన్నెత్తి కూడా చూడకుండా.ఎన్నో రకాల కార్యాలను అలుపెరగకుండా, అలవోకగా చేస్తూ. సంతోషానికి సంబరపడకుండా, బాధ కలిగినపుడు కుంగిపోకుండా. అందరికీ సంతోషాన్ని పంచుతూ. నిరుపేదలకు పేద విద్యార్థులకుసాయం చేస్తూ .ఓ సగటు మనిషిలా జీవిస్తోన్న వారిని స్థితప్రజ్ఞులు అంటారు. అలాంటి కోవకు చెందిన వ్యక్తి సేవ మూర్తి గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్. ఆయన ఆలోచనలు, ఆచరణ విధానం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకు కృషి, పట్టుదల, పారదర్శక జీవన విధానం, అతీంద్రయమైన సంకల్ప బలం, ఇంద్రియ నిగ్రహం ఉండాలి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారిని కారణజన్ములు అంటారు. అటువంటి కోవకు చెందినవారే ఈ సేవ మూర్తి ఆర్డిఓ కిరణ్ కుమార్ రే, పదిమందికి మేలు జరుగుతుంది అనుకుంటే చాలు, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అడుగు ముందుకు వేసేస్తారు సేవ మూర్తి. 'మానవ సేవే మాధవసేవ'గా గుర్తెరిగి, ఆచరిస్తూ.మానవత్వాన్ని చాటుకుంటున్న మహోన్నత వ్యక్తి సేవ మూర్తికాబట్టే ఆయనను గుర్తించి ఆ సేవ మూర్తికి సేవ పుష్కరం అందించడంపై నియోజకవర్గ ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు ఆర్డిఓ కిరణ్ కుమార్ పై పూల వర్షం కురిపిస్తున్నారు. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం ఆయన.. ఒక సాధారణ వ్యక్తి ఎలా జీవిస్తారో.ఆయనకూడా అలాగే జీవిస్తారు. షాపింగ్లు చేయడం, వేలకు వేలు ఖర్చుపెట్టడం వంటి విషయాలు ఆయన అస్సలు తెలియవనే చెప్పాలి. సేవనే పరమావధిగా, స్థితప్రజ్ఞతనే ఆభరణంగా మలచుకున్న సేవామూర్తి ఆర్డిఓ కిరణ్ కుమార్అలాంటి మహోన్నత సేవ మూర్తికివేనవేల వందనాలు తెలుపుతున్న గూడూరు నియోజకవర్గ ప్రజలు. ఆపదలో ఉన్నామంటే అక్కున చేర్చుకుని నేనున్నాను అంటూ ఆ పేదలకు భరోసా ఇస్తూ ఆయన మంచితనాన్ని చాటుకుంటున్నారు.77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను తిరుపతి జిల్లా పుత్తూరు లోని ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంత్రి నారాయణ స్వామి వారి నివాసం ఆయన చేతుల మీదుగా డేరింగ్ డైనమిక అధికారి ఆర్డీవో కిరణ్ కుమార్ ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ ను అందుకున్నారు.



## స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్



సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్) స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కూతురు నర్సింహా నిర్వహించిన జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొన్న అమీర్పేట్ మాజీ కార్పొరేట్ శేషు కుమారి జెండా ఆవిష్కరించింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు. ప్రవీణ్ రెడ్డి, రవికుమార్,లక్ష్మీ బస, పుష్పలత తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఉత్తమ తాహసిల్దారుగా శివరామ సుబ్బయ్య



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి మండలతాహసిల్దార్ శివరామ సుబ్బయ్య ఉత్తమ తాసిల్దారుగా ఎంపికై, మంగళవారం తిరుపతిలో జరిగిన స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిచేతుల మీదుగా ఉత్తమ తాసిల్దార్ గా శివరామ సుబ్బయ్య ప్రశంసా పత్రం అందుకున్నారు. రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తూ, రాణిస్తూ పేదలకు రెవెన్యూ సేవలు అందిస్తూ, వివిధ సమస్యలను పరిష్కరిస్తూ అన్ని విభాగాలలో ఆయన చూపుతున్న ప్రతిభను గుర్తించిన, ఉన్నత అధికారులు ఆయన సేవలను గుర్తించి, ఉత్తమ తాసిల్దార్ గా ఎంపిక చేసి విశిష్ట పురస్కారాన్ని అందించారు. తాసిల్దార్ శివరామ సుబ్బయ్య ఇంకా మెరుగైన సేవలు అందించి రాణించాలని, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ,సహోద్యోగులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## ఓజిలి ఎంఈఓ శైలజ కు ఉత్తమ సేవా పత్రం



ఓజిలి( ప్రశ్న న్యూస్) ఓజిలి మండలం విద్యాశాఖ అధికారిణి శైలజా అధికారానికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆమె చేసిన సేవలకు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, ఎమ్మెల్యే వెలగపల్లివరప్రసాదరావు, ఎమ్మెల్సీ మెరుగు మురళీధర్ చేతుల మీదగా మంగళవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉత్తమ సేవ పురస్కారం ప్రశంస పత్రం అందుకున్నారు. మండల విద్యాశాఖ అధికారిగా సేవలందించిన తన కష్టాన్ని గుర్తించి ఉన్నతాధికారులు ప్రశంస పత్రాన్ని అందజేయడం శుభ పరిణామం అని రానున్న కాలంలో మరో ఎన్నో అవార్డులు అందుకోవాలని ఓజిలి మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఎంఈఓ శైలజకు అవార్డు రావడం పై మండల అధికారులు ,ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు ,సంతోషం వ్యక్తం చేశారు.

## స్లేట్ ది స్కూల్ లో పిల్లలు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు





సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్) భారతదేశం తన 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా జరుపుకుంటుంది, 76 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం వేడుకల థీమ్ "నేషన్ ఫస్ట్, ఆల్వేస్ ఫస్ట్," విస్తృతమైన "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" వేడుకలో అంతర్భాగం. మంగళవారం అమీర్‌పేట స్లేట్ ది స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసిన పాఠశాల విద్యార్థులు దేశభక్తితో కూడిన నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. మంగళవారం ఇక్కడ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో స్లేట్ ది స్కూల్ ప్రైమరీ క్లాస్‌ల ఆవరణలో రంగురంగుల దుస్తుల రూపాన్ని సంతరించుకుంది. స్లేట్ ది స్కూల్ నిర్వహించిన 'జై హో ఇండియా', ఫిర్ భీ దిల్ హే హిందూస్థానీ సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. యు.కె.జి 'సి' విభాగం పాఠశాలలకు చెందిన 12 మంది బాలల సాంస్కృతిక బృందాలు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ డ్యాన్స్‌లో బేబీ దివిక్ష, బేబీ హాన్విక, మాస్టర్ యశ్వంత్, మాస్టర్ జైనుల్ తదితరులు వారిని నృత్యంతో ఆకట్టుకున్నారు. దేశభక్తి ఇతివృత్తాలపై ఆధారపడి ఉన్నా కార్యక్రమంలో వారి వారి ప్రదర్శనము చూపెట్టారు.ఈ కార్యక్రమంలో కాస్ట్యూమ్స్, లైటింగ్ సిస్టమ్ ప్రదర్శనలకు రుచిని జోడించాయి. ఆ చిన్నారులు ప్రేక్షకుల నుండి ప్రత్యేక చప్పట్లు అందుకున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు



సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్) సనత్ నగర్ అసెంబ్లీ పరిధిలోని అమీర్ పేట్, సనత్ నగర్, పాటిగడ్డ, మోండా డివిజన్, రాం గోపాల్ పేట్, బేగం పేట్ మరియు ఆదిత్య హోం టెల్ హోటల్ తో పాటు హిందూ పబ్లిక్ స్కూల్ లలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేసిన మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్.ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులను స్మరించుకోవడం జరిగింది.

## కాలకూట విషంగా

# కల్తీ పాలు





- తెలంగాణతో పాటు హైదరాబాద్ లోనూ విచ్చలవిడిగా కల్తీ
- పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్లు, ప్రభుత్వ అధికారులు
- కల్తీ పాలతో క్రమేపీ లక్షలాది మంది ప్రజలకు అనారోగ్యం
- పాల కల్తీపై ఉక్కు పాదం మోపాలని వినియోగదారుల డిమాండ్
- చిన్నపిల్లల ఆరోగ్యానికి మరింత ప్రమాదకంగా మారిన కల్తీ పాలు
- పాలకుల నిర్లక్ష్యమే ప్రజలకు శాపమా.?



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణలో ప్రస్తుతం ఎక్కడ చూసినా కల్తీ పాల విజృంభణే. మరో తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇందుకు ఏమాత్రం మినహాయింపు కాదు. ఎందుకంటే రోజూ కొన్ని లక్షల లీటర్ల పాలు పితుకుతుంటే అందులో వేలాది లీటర్ల పాలు కల్తీవే అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే కల్తీ పాలతో ఎన్నో రోగాల బారిన పడి లక్షలాది మంది జనం అనారోగ్యం పాలవుతు ప్రాణాలు విడుస్తున్నారు. కడుపులో మంట దగ్గర్నుంచి క్యాన్సర్ వరకు రకరకాల రోగాలు ఈ కల్తీ పాల ద్వారా వస్తున్నట్లు సమాచారం. ఓ వైపు ప్రభుత్వాలు ఫుడ్ ఇన్స్పెక్టర్లను నియమిస్తూ ఆహార భద్రతకు ప్రాధాన్యమిస్తుంటే మరోవైపు అధికార యంత్రాంగం ఆయా ఆహార భద్రతా చట్టాలను సరైన రీతిలో అమలు చేయకుండా పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రి ఖర్చుల కోసం తమ జేబులకు చిల్లులు పెట్టుకుంటున్నారు. మరోవైపు ఆరోగ్యకరమైన జీవన శైలి లేక అవస్థలు పడుతున్నారు.అందుకే పాలను పరీక్షించుకోవడం ప్రజలే బాధ్యతగా భావించాల్సిన రోజులు వచ్చేశాయి. అందుకే పాల నాణ్యతను తెలుసుకునేందుకు ఈ చిట్కాలను ప్రయత్నించండి. మీ ఇంట్లోని వారందరికీ ఆరోగ్యదాయకం.మనలో చాలా మంది పాలు తాగకుండా పనిచేయలేరు. ఉదయం అల్పాహారం, టీ లో పాలు చాలా ముఖ్యమైనవి. ఇంట్లో పిల్లలకు కూడా పాలు తప్పనిసరి కావాలి. ప్రతి రోజూ ఉదయం చాలా ఇళ్లలో కొన్ని వంటకాలను తరచుగా పాలతో తయారుచేస్తారు. అలాంటి పాలు స్వచ్ఛమైనవా లేదంటే. కల్తీవా అని మీరు అనుమానించినట్లయితే..మీరు మీ ఇంట్లోనే పాల నాణ్యత, స్వచ్ఛతను తనిఖీ చేసుకోవచ్చు. అవును, ఇంట్లో పాలను పరీక్షించడం చాలా సులభం. పాల స్వచ్ఛతను ఎలా చెక్ చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలను 6 రకాలుగా కల్తీ చేస్తున్నారు.**

1. నీరు 2. యూరియా 3. సింథటిక్ పాలు 4. స్టార్చ్
5. డిటర్జెంట్
6. పామాయిల్ నూనె

**మీ ఇంట్లో కల్తీ పాలు వాడుతున్నారో తెలియాలంటే ఈ చిట్కాలు పాటించండి.**

### కల్తీ పాల తనిఖీ పద్ధతులు..

**1. నీటితో పాలను కల్తీ చేయుట:**

పాలలో నీరు కలిపారా లేదా తెలుసుకోవాలంటే వాలుగా ఉన్న బండ/చెయ్యిపై పాలు పోయాలి. మెల్లగా కదిలితే అవి స్వచ్ఛమైన పాలు. జరజరా జారిపోతే నీరు కలిపినట్టేనని అర్థం చేసుకోవాలి. పచ్చి పాలను సన్నని ధారగా గ్లాసు మీదగానీ స్టీల్ ప్లేటు మీదగానీ జారవిడిస్తే నీరు కలిసిన పాలలో పలుచనితనం తెలుస్తుంది.

**పాలలో సహజంగా ఉండాల్సినవి :**

కనీస వెన్న (గేదెపాలు 6 శాతం ఆవుపాలు 3.0 శాతం) వెన్న కాని పదార్థం (గేదెపాలు 9.0 శాతం – ఆవుపాలలో 8.5శాతం) ఉండాలి. ఇవి లేకపోతే, నాణ్యతను తెలుసుకునేందుకు లాక్టోమీటరు, బ్యుటిరోమీటరు లేదా ఎలక్ట్రానిక్ మిల్క్ టెస్టింగ్ మిషన్లతో గుర్తించవచ్చు. పాలలో అత్యంత తేలికగా ఉండే వెన్నను, కొవ్వును తొలగించి, అదేపాలలో కొంత నీటితో కల్తీ చేస్తే పాల సాంద్రత (మిల్క్ డెన్సిటీ ) అంతగా మారదు.నీరు కలిపితే పాలు పల్చగా మారతాయి. అవి కనిపించకుండా అందులో గ్లూకోజ్ లేదా యూరియా లేదా పిండిపదార్థాలను కలుపుతున్నారు. డిటర్జెంట్ పౌడర్తో కల్తీ 8.4 శాతం మేర ఉన్నట్లు నమూనాల్లో నిర్ధారణ అయ్యింది. మరోవైపు పాల సేకరణలో వినియోగించిన పాత్రలు శుభ్రంగా కడగకపోయినా, కృత్రిమ పాలను అసలు పాలల్లో కలిపినా కల్తీ స్పష్టంగా తెలుస్తుంది.

**2. డిటెర్జెంట్ :** కొన్నిసార్లు పాలు సబ్బు వాసన, నురగ వాసన వస్తుంటాయి. ఆ పాలను మీరు చేతి వేళ్ల మీదకు తీసుకుని పరిశీలించవచ్చు. కొన్ని పాలను చేతిలో వేసుకుని రుద్దాలి. అప్పుడు సబ్బుగా, నురగగా అనిపిస్తే రసాయనాల మిశ్రమంతో తయారైందని గుర్తించాలి.

**3. సింథటిక్ పాలు :** మనం తినే స్వీట్లు మొదలు వంట వరకు అనేక వంటల్లో పాలను విరివిగా ఉపయోగిస్తాం. కల్తీ పాలను గుర్తించేందుకు ఇంట్లోనే కోవా తయారు చేసేందుకు ప్రయత్నించండి. పాలు కోవా అయ్యే వరకు చెంచాతో కలుపాలి. తక్కువ మంట మీద ఆ పాలను మరిగే దాకా కాయాలి. తర్వాత మంట మీద నుంచి గిన్నెను దించి 2 నుంచి 3 గంటలు వేచి చూడాలి. అయితే ఇందులో ఘన కోవా నూనెగా ఉంటే, పాలు నాణ్యతతో ఉన్నట్టే. అదే రాయిలాగా గట్టిగా మారితే, పాలు సింథటిక్ అని భావించాలి.

పాలలో సింథటిక్ ఉంటే వాసన ద్వారా గుర్తించడం ఈజీ. పాలు మరుగుతున్నప్పుడు దాని వాసన క్రమంగా వస్తుంటుంది. రుచిలేకపోవడం, చెడు వాసన ద్వారా సింథటిక్ పాలుగా అర్థం చేసుకోవచ్చు.

**4. స్టార్చ్, పిండిపదార్థాలు..**

పాలు చిక్కగా కనిపించాలని పిండి పదార్థాలు, గంజిపొడి కలుపుతుంటారు. 2–3 మి.లీ. పాలను ఒక చెంచాలో తీసుకొని అంతే మోతాదులో నీళ్లు కలిపి మరగబెట్టి చల్లార్చాలి. అందులో 5 చుక్కలు 'టించర్ అయోడిన్' కలపాలి. (ఇది ఔషధ దుకాణాల్లో లభ్యమవుతుంది.) పిండి పదార్థాలు కలిపి ఉంటే పాలు నీలి రంగులోకి మారుతాయి. కల్తీ కాకపోతే తెల్లగానే ఉంటాయి.

**5. యూరియా :**

పాలను కల్తీ చేసేందుకు సాధారణంగా యూరియానే వాడుతుంటారు. ఇది రుచిని మార్చదు కనుక దీన్ని కనిపెట్టడం చాలా కష్టం. మరో విషయం ఏంటంటే యూరియా ప్రమాదకరమైంది కనుక ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. పాలలో యూరియాను గుర్తించేందుకు లిట్మస్ పేపర్ను ఉపయోగించాలి. ఇందుకోసం పాలలో సోయాబీన్ పొడి వేసి బాగా కలపాలి. ఐదు నిమిషాల తర్వాత అందులో ఎర్రని లిట్మస్ పేపర్ ను ముంచాలి. ఆ పేపర్ రంగు నీలి రంగులోకి మారితే గనుక అందులో యూరియా ఉందని అర్థం చేసుకోవాలి.

## కల్తీని గుర్తించే సులభ మార్గం..

మరో ముఖ్యం విషయం ఏంటంటే, పాలు కింద పడితే వెంటనే అటు ఇటు పరుగులు పెడుతుంది. ఇంట్లోని సాఫ్ట్ ప్రదేశంలో గానీ, ఉపరితలంపై గానీ 2 నుంచి 3 పాల చుక్కలను వేయండి. అది మెల్లగా ఏదో ఒకవైపునకు వెళుంది. పాలు పారిన దారిలో తెల్లగా కనిపిస్తే, స్వచ్ఛమైన పాలుగా భావించాలి.

అలా కాకుండా వేగంగా పారితే మాత్రం అవి కల్తీ పాలు. పాలు పారిన దారిలో తెల్లగా ఏమీ కనిపించదని గుర్తుంచుకోవాలి.ఆధునిక కాలంలో ఆహారం నుంచి ఔషధం వరకు అన్నీ కల్తీ అవుతుండటం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు అక్రమార్కులపైనా, కల్తీదారులపైనా పోలీసులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు ఉక్కుపాదం మోపాలని, కల్తీని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## సులభ్ ఇంటర్నేషనల్ సృష్టికర్త

# బిందేశ్వర్ పాథక్ కన్నుమూత

- సామాన్యుల జీవితాల్లో పెను మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి
- సఫాయీ కర్మచారీలతో కలిసి జీవించిన మానవతావాది
- భారత్‌తో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సులభ్ ఇంటర్నేషనల్.. దేశంలో ఈ పేరు తెలియని పౌరుడు ఉండరు. ప్రజా జీవితంలో పెను మార్పునకు కారణమైన ఆలోచన ఇది. ఆ ఆలోచన వెనుక ఉన్న మానవతావాది, సామాజిక కార్యకర్త, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు బిందేశ్వర్ పాథక్ ఇకలేరు. గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 80 ఏళ్లు. దేశంలో బహిరంగ మల విసర్జనకు వ్యతిరేకంగా కృషి చేసిన యోధుడాయన. కోట్లాది మంది పేదలకు ఉచితంగా టాయిలెట్లు నిర్మించి ఇచ్చిన మానవతామూర్తి. వేలాది ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో విశేషమైన కృషి చేశారు. పరిశుభ్రతపై అలుపెరుగని పోరాటం చేసిన బిందేశ్వర్ పాథక్ ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం (ఆగస్టు 15) సాయంత్రం తన చివరి శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పాథక్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటన్నారు. కొన్నేళ్ల కిందటి సంగతి. తెలియని ప్రాంతాలకు, దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే.. మార్గమధ్యంలో ఒకటికో, రెండుకో వెళ్లాల్సి వస్తే, ఆ పరిస్థితి ఊహించుకోడానికే భయానకం. బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో మరుగుదొడ్లు ఉన్నా నిర్వహణ సరిగాలేక, వాటిల్లోకి వెళ్లాల్సి వస్తే వాంతి చేసుకోవాల్సిన పరిస్థితి. అలాంటి భయానక సమస్యకు ఒక చిన్న ఆలోచనతో పరిష్కారం చూపించారు బిందేశ్వర్ పాథక్. ప్రభుత్వ, పౌరుల భాగస్వామ్యంతో అద్భుతాలు చేయొచ్చని చూపించారు. 'సులభ్ కాంప్లెక్స్'ల నిర్మాణంతో సామాన్యుల జీవితాల్లో పెను మార్పులు వచ్చాయని చెబితే అతిశయోక్తి కాదు. ఆ సమస్య తీవ్రత తెలిసిన వారికి ఆ విషయం తేలిగ్గానే అర్థమవుతుంది.

### 'సులభ్' అంటే మరుగుదొడ్లు మాత్రమే కాదు

'సులభ్ ఇంటర్నేషనల్' పేరు చెబితే చాలా మందికి మరుగుదొడ్లు మాత్రమే గుర్తుకురావొచ్చు. కానీ, ఆ సంస్థ ద్వారా బిందేశ్వర్ పాథక్ చేసిన సేవా కార్యక్రమాలు అనేకం. భారత్‌లోనే కాదు, అనేక దేశాల్లో పేదల జీవితాల్లో వెలుగులు నింపారు పాథక్. సులభ్ ఇంటర్నేషనల్ ద్వారా 5.4 కోట్ల ప్రభుత్వ టాయిలెట్లను నిర్మించి ఇచ్చారు. పేదల కోసం మరో 13 లక్షల టాయిలెట్లు నిర్మించి ఇచ్చారు. వీటి కోసం అత్యంత చవకైన 'టుపిట్' సాంకేతికతను ఉపయోగించారు.

### మానవవ్యర్థాలను మనుషులతో శుభ్రం చేయించడమా?

మనుషుల మలమూత్రాలను మనుషులతోనే శుభ్రం చేయించే విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు బిందేశ్వర్ పాథక్. దీన్ని రద్దు చేసేందుకు ఉద్యమాన్నే నడిపారు. 1970లో 'సులభ్ ఇంటర్నేషనల్' సంస్థను స్థాపించారు. మానవతా దృష్టికి సాంకేతికతను జోడించి పని చేయడమే ఈ సంస్థ ఉద్దేశం. పర్యావరణ పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణతో పాటు మానవ హక్కుల కోసం ఈ సంస్థ ద్వారా విశేష కృషి చేశారు పాథక్. సఫాయీ కార్మికులకు ఎలాంటి రక్షణ తొడుగులు లేకుండా వారి చేతులతోనే మానవ వ్యర్థాలను తొలగించే పరిస్థితిని తీవ్రంగా ఖండించారు. ఇది వారిని కించపరిచే చర్యేనని పేర్కొన్నారు. పాథక్ పోరాటంతో ఈ సమాజం లో ఏళ్లుగా నాటుకుపోయిన విధానాలను రూపుమాపేందుకు ప్రభుత్వం అనేక చట్టాలు చేసింది.

### ఈ చిన్న ఉదాహరణ చాలు.. పాథక్ మనసు ఎంత గొప్పదో చెప్పేందుకు

మ్యాన్‌హోళ్లలోకి దిగి, మానవ వ్యర్థాలను శుభ్రంచేసే సఫాయీ కర్మచారీ కుటుంబాలతో కలిసి ఉండి, వారి కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు పాథక్. ఈ ఒక్క ఉదాహరణ చాలు పేదల జీవితాలను మెరుగుపర్చడం పట్ల ఆయన సంకల్పం, నిబద్ధత ఎంత గొప్పదో చెప్పడానికి. సఫాయీ కర్మచారీ జీవితాల్లో తీసుకువచ్చిన మార్పునకు, పర్యావరణ పరిశుభ్రత, సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకం లాంటి విషయాల్లో బిందేశ్వర్ పాథక్ చేసిన కృషికి గాను ఆయన్ని ఎన్నో అవార్డులు వరించాయి. 1991లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ని 'పద్మ భూషణ్' అవార్డుతో సత్కరించింది. బీహార్‌లోని హాజీపూర్‌లో 1943లో బిందేశ్వర్ పాథక్ జన్మించారు. ఇండియన్ రైల్వేకు చెందిన స్వచ్ఛ రైల్ మిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గానూ ఆయన పని చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున భాగల్పూర్ నుంచి పోటీ చేసి గెలిచారు. పరిశుభ్రత, తదితర అంశాలపై అనేక పుస్తకాలను రాశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేసిన పాథక్ మృతి పట్ల సామాన్యుల నుంచి ప్రముఖుల వరకూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## అయ్యో పాపం.

# బుగ్గి పాలైన బతుకులు

- పూరిల్లు దగ్ధం- వీధిన పడ్డ కుటుంబం - 4 లక్షలు ఆస్తి నష్టం
- అగ్నికి ఆహుతైన బంగారం ఇతర సామాగ్రి - ప్రభుత్వం,దాతలుఆదుకోవాలని వేడ్కోలు





**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** మండల కేంద్రమైన ఓజిలి మరియప్ప గిరిజన కాలనీ లో నివాసముంటున్న అని గాని బుజ్జయ్య పూరిల్లు మంగళవారం అగ్నికి ఆహుతి అయింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిసిపడి పూరి కప్పు ను అంటుకున్నాయి. దీంతో మంటలు ఒక్కసారిగా ఎగసిపడి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో బీరువా, ఫ్రిడ్జ్, మోటర్ వాహనం, నాలుగు సవరణ బంగారు ఇంకా ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఓజిలి పోలీసులు , అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. రోజు కూలి నాలి చేసుకొని బంగారు వస్తువులు కొనుక్కొని భద్రపరిచిన మంటల్లో కాలిపోయాయని తమను ప్రభుత్వం ఆదుకొని తక్షణ సాయం కింద ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బుజ్జయ్య కోడలు భర్త చనిపోవడంతో బుజ్జి కోడలకు ఇద్దరు పిల్లలు ఇక్కడే నివాసం ఉంటున్నారు. కూలీ నాలి అప్పు సప్పు చేసి కూడబెట్టుకున్న ధనము, ధాన్యము ఇతర సామాగ్రి వస్తువులు కాళీ బూడిద సోకాన్ని మిగిల్చాయని వారు కన్నీరు పర్యంతమయ్యారు. ఓజిలి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య మాట్లాడుతూ దగ్ధమైన ఇల్లును పరిశీలించి ఆస్తి నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదించి మర సాయం అందేలా కృషి చేస్తానని తాసిల్దార్ తెలిపారు.


## పాలమ్మినా.. పూలమ్మినా.. రికార్డుల్లోకెక్కినా

- మంత్రి మల్లారెడ్డికి ప్రతిష్టాత్మక అవార్డు
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు
- విజనరీ మ్యాన్ అవార్డు ప్రదానం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పాలమ్మినా.. పూలమ్మినా.. కష్టపడ్డా.. సక్సెస్ అయినా.. అంటూ ఒక్క డైలాగ్ సోషల్ మీడియాలో ఫేమస్ అయిన మంత్రి మల్లారెడ్డి ఇప్పుడు రికార్డుల్లోకి ఎక్కారు. ఈ ఒక్క డైలాగుతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నారు. మల్లారెడ్డి పడిన కష్టానికి ఆయనకు విజనరీ మ్యాన్ అవార్డు వరించింది. 77 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజ్‌లో మంత్రి మల్లారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు అవార్డు ప్రదానం చేశారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడంపై మంత్రి మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కష్టపడితే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చుంటూ మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు. తన విజయానికి ఈ అవార్డు సాక్ష్యంగా నిలుస్తుందంటూ మంత్రి చెప్పుకొచ్చారు. తాను ఏ డైలాగుతో అయితే ఫేమస్ అయి అవార్డు సొంతం చేసుకున్నారో అదే డైలాగ్‌ను మరోసారి చెప్పుకొచ్చారు. పాలు అమ్మినా పూలు అమ్మినా కాలేజీలు స్థాపించి ప్రపంచం గర్వించే డాక్టర్లను, ఇంజినీర్లను తయారు చేస్తున్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని మంత్రి మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. ప్రజల ఆశీర్వాదం వల్లే జీవితంలో తనకు అన్ని సంపదలు చేకూరాయని తెలిపారు. ఇక మిగిలిన జీవితమంతా ప్రజా శ్రేయస్సు కోసమే పని చేస్తానని మల్లారెడ్డి వెల్లడించారు.

ఇదిలా ఉంటే అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పాలమ్మినా పూలమ్మినా కష్టపడ్డా సక్సెస్ అయినా అంటూ ఓ రేంజ్‌లో ప్రసంగాన్ని దంచేశారు. కాగా ఈ స్పీచ్ సోషల్ మీడియాలో తెగ ట్రెండింగ్ అయ్యింది. ఆ తర్వాత.. ఆయన ఏ స్టేజ్ ఎక్కి ఏం మాట్లాడినా తెగ ట్రెండ్ అయ్యింది. ఆ మధ్య మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కూడా మంత్రి మల్లారెడ్డి స్పీచుల గురించి ఆసక్తిర కామెంట్లు కూడా చేశారు. మల్లన్న ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్‌లో ఉన్నాడు అంటూ కేటీఆర్ సరదాగా కామెంట్ చేయగా మల్లారెడ్డి చేసిన తుమ్మితే తుపాన్ వస్తది అన్న డైలాగును బాలకృష్ణ తర్వాతి సినిమాలో పెడతారంటూ కవిత కూడా చెప్పటం విశేషం. ఇప్పుడు ఏకంగా ఆయనను విజనరీ మ్యాన్ అనే అవార్డు కూడా వరించింది.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588